(భారత గెజిట్‌లో, ఎక్స్ట్రాఆర్డినరీ, పార్ట్ -II, సెక్షన్ 3, సబ్ సెక్షన్ (ii) తేదీ 6 జనవరి 2011న ప్రచురితం కానుంది)

# కోస్టల్ రెగ్యులేషన్ జోన్ నోటిఫికేషన్

## పర్యావరణం మరియు అటవీ మంత్రిత్వ శాఖ

(పర్యావరణం, అడవులు మరియు వన్యప్రాణుల శాఖ)

పర్యావరణ (పరిరక్షణ) చట్టం, 1986 లోని సబ్ సెక్షన్ (1) క్లాజ్ (V) ఆఫ్ సబ్ సెక్షన్ (2) ఆఫ్ సెక్షన్ 3 క్రింద ఎస్.ఓ.19 (ఇ) తో 15 సెప్టెంబర్ 2010 వ తేదీన ప్రచురితమైన ముసాయిదా నోటిఫికేషన్‌లో తీర ప్రాంతాలను తీర నియంత్రణ ప్రాంతాలుగా ప్రకటిస్తూ, సిఆర్‌జెడ్‌లో పరిశ్రమలు, కార్యక్రమాలు, ప్రక్రియలపై నియంత్రణలను విధిస్తూ ప్రజల సూచనలను, అభ్యంతరాలను వ్యక్తం చేయవలసిందిగా కోరటం జరిగింది.
సంబంధిత గెజిట్ కాపీలను ప్రజలకు 15 సెప్టెంబర్ 2010వ తేదీన అందుబాటులో ఉంచటం జరిగింది.
ఇందుకు సంబంధించి ప్రజల నుంచి అందిన సలహాలు, అభ్యంతరాలను కేంద్ర ప్రభుత్వం పరిగణన లోకి తీసుకొంది.

తీర ప్రాంతాలలో నివసించే జాలర్లకు, స్థానిక కమ్యూనిటీలకు జీవనోపాధి భద్రతను కల్పించేందుకు, తీర ప్రాంతాల పరిరక్షణకు, ఆయా ప్రాంతాల ప్రత్యేక పర్యావరణాన్ని, సముద్ర తీర ప్రాంతాన్నీ కాపాడేందుకు; తీర ప్రాంతాలలో సంభవించే ప్రకృతి విపత్తులు, గ్లోబల్ వార్మింగ్ కారణంగా సముద్ర మట్టాలు పెరగటం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని, శాస్త్రీయ నియమాలకు అనుగుణంగా సుస్థిరాభివృద్ధి కొనసాగేలా చేసేందుకు పర్యావరణ పరిరక్షణ చట్టం, 1986 (29 ఆఫ్ 1986) లోని సెక్షన్ 3, సబ్ సెక్షన్ (2) లోని సబ్ సెక్షన్ (1), క్లాజ్ (5) క్రింద సంక్రమించిన అధికారాల ద్వారా కేంద్ర ప్రభుత్వం దేశం లోని తీర ప్రాంతాలు, టెరిటోరియల్ వాటర్ పరిమితి వరకు ఉన్న నీటి విస్తీర్ణాన్ని అండమాన్, లక్షద్వీప్ దీవులు, ఈ దీవుల చుట్టూ ఉన్న సముద్ర ప్రాంతాలను మినహాయించి, తీర ప్రాంత నియంత్రణ (సిఆర్‌జెడ్) పరిధి లోనికి తీసుకు వస్తూ ఆయా ప్రాంతాలలో పరిశ్రమలను నెలకొల్పటం, విస్తరించటం, కార్యక్రమాలు, ప్రక్రియలను నిర్వహించటం, ఉత్పత్తి లేదా హజార్డస్ సబ్‌స్టెన్సెస్ (హాండ్లింగ్, మేనేజ్‌మెంట్ అండ్ ట్రాన్స్‌బౌండరీ మూవ్‌మెంట్) రూల్స్, 2009 లో పేర్కొన్న ప్రకారం హానికర పదార్థాల హాండ్లింగ్, నిల్వ లేదా తొలగింపులను చేపట్టటంలో సిఆర్‌జెడ్‌లో నియంత్రణలను విధించటం జరిగింది.
(I) పర్యావరణ (పరిరక్షణ) చట్టం, 1986 లోని నియమం 5 లోని ఉప నియమం (3) లోని క్లాజ్ (డి) ద్వారా సంక్రమించిన అధికారాలకు లోబడి , భారత ప్రభుత్వ పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖ 19 ఫిబ్రవరి 1991వ తేదీన దేశం లోని తీర ప్రాంతాల సంరక్షణ లక్ష్యంగా చేసిన ఎస్ఓ నెంబర్ 114 (ఇ) నోటిఫికేషన్ స్థానంలో, కేంద్ర ప్రభుత్వం క్రింద ప్రాంతాలను సిఆర్‌జెడ్ గా ప్రకటించటంతో పాటు ఈ నోటిఫికేషన్ వెలువడిన తేదీ నుంచి పరిశ్రమల ఏర్పాటు, విస్తరణ, కార్యక్రమాలు, ప్రక్రియలను సిఆర్‌జెడ్ లో చేపట్టటంలో క్రింద నియంత్రణలను విధిస్తుంది.

(i) సముద్రం వైపు నుంచి భూభాగం వైపునకు హై టైడ్ లైన్ (ఇప్పటి నుంచి హెచ్‌టిఎల్‌గా పేర్కొనటం జరుగుతుంది) నుంచి 500 మీటర్ల ప్రాంతం వరకు ఉన్న భూ భాగం

(ii) సముద్రంతో సంబంధం కలిగి ఉండి, ఆటుపోట్ల ప్రభావానికి గురయ్యే జలాశయాల పక్క భూభాగం వైపునకు హెచ్‌టిఎల్ నుంచి 100 మీటర్ల వరకు ఉన్న ప్రాంతానికి లేదా క్రీక్ వెడల్పులలో ఏది తక్కువ ఉంటే, ఆ ప్రాంతానికి సిఆర్‌జెడ్ వర్తిస్తుంది. ఎంత దూరం వరకు ఆటుపోట్ల ప్రభావం ఉందనే దానిని బట్టి, జలాశయాల పక్కన ఉన్న ప్రాంతాలలో అభివృద్ధిని నియంత్రించాల్సి ఉంటుంది. సంవత్సరంలో అత్యంత పొడిగా ఉన్న కాల వ్యవధిలో కొలిచిన క్షార సాంద్రత వేయికి 5 భాగాలు (పిపిటి)ని ఆధారంగా చేసుకొని, ఎంత దూరం వరకు ఆటుపోట్ల ప్రభావం ఉంటుందనేది తీర ప్రాంత నిర్వహణ ప్రణాళికలలో (సిజెడ్ఎంపి) స్పష్టంగా గుర్తించి, నమోదు చేయాలి.

వివరణ : - ఆటుపోట్ల ప్రభావానికి గురయ్యే నీటి ప్రాంతాలు అంటే, సముద్రం, తీర ప్రాంతం, నదీ ముఖద్వారం, నదులు, బ్యాక్ వాటర్స్, లాగూన్‌లు, సరస్సులు ఆటుపోట్ల ప్రభావానికి గురయ్యే జలాశయాలవుతాయి.

(iii) భూభాగం వైపునకు హెచ్‌టిఎల్ నుంచి 500 మీటర్ల దూరం మరియు హజార్డ్ రేఖల మధ్య ఉన్న ప్రాంతం. సముద్రం వైపు నకు సంబంధించి హజార్డ్ రేఖ నుంచి 100 మీటర్ల వరకు ఆటుపోట్లకు గురయ్యే ప్రాంతం. హజార్డ్ రేఖ అంటే ఆటుపోట్లు, అలలు, సముద్ర మట్టం పెరుగుదల, తీర రేఖలో మార్పులను పరిగణన లోనికి తీసుకొంటూ సర్వే ఆఫ్ ఇండియా (ఎస్‌ఓఐ) ద్వారా పర్యావరణం మరియు అడవుల మంత్రిత్వ శాఖ నిర్ధారించిన రేఖ.

(iv) హెచ్‌టిఎల్, లో టైడ్ లైన్ (ఎల్‌టిఎల్) ల మధ్య ఉన్న భూభాగం. దీనినే ఇంటర్ టైడల్ జోన్‌గా కూడా వ్యవహరిస్తారు.

(v) సముద్రానికి సంబంధించి ఎల్‌టిఎల్ నుంచి టెరిటోరియల్ వాటర్ పరిమితి (12ఎన్‌ఎం) మధ్య ఉన్న నీరు, బెడ్ ఏరియాల ప్రాంతం లేదా ఆటుపోట్ల ప్రభావానికి గురయ్యే జలాశయాలకు సంబంధించి ఒడ్డున ఉన్న ఎల్‌టిఎల్ నుంచి ఆవలివైపున ఉన్న ఒడ్డున ఉన్న ఎల్‌టిఎల్‌లకు మధ్య ఉన్న నీరు, బెడ్ ఏరియాల ప్రాంతం.

2. స్ప్రింగ్ టైడ్ సమయంలో నీరు భూమి పైన ఎంత వరకు చేరుతుందో ఆ రేఖను ఈ నోటిఫికేషన్ నిమిత్తం హెచ్‌టిఎల్‌గా పరిగణించటం జరుగుతుంది. అనుబంధం - 1 లోని సాధారణ మార్గదర్శకాలను అనుసరించి కేంద్ర ప్రభుత్వం అనుమతించిన డీమార్కేటింగ్ అథారిటీ లేదా అథారిటీలు దేశం లోని అన్ని ప్రాంతాలలో ఏకరీతిన హెచ్‌టిఎల్‌ను నిర్థారించటం జరుగుతుంది. నోటిఫికేషన్ విడుదల అయిన తేదీ నుంచి సంవత్సర కాలం లోపు హై టైడ్ లైన్‌ను నిర్థారించటం జరగాలి.

3. సిఆర్‌జెడ్‌లో నిషేధించిన కార్యక్రమాలు - కోస్టల్ రెగ్యులేషన్ జోన్‌లో ఈ క్రింది కార్యక్రమాలను నిషేధించటం జరిగింది.
(i) కొత్త పరిశ్రమల ఏర్పాటు, విస్తరణ క్రిందివి మినహా, -
ఎ) నీటితో నేరుగా సంబంధం ఉన్నవి లేదా ఫోర్‌షోర్ సౌకర్యాలు ప్రత్యక్షంగా అవసరమైనవి
వివరణ : ఫోర్‌షోర్ సౌకర్యాలు అంటే ఈ నోటిఫికేషన్ క్రింద అనుమతించిన పోర్టులు, హార్బర్లు, జెట్టీలు, క్వేలు, వార్ఫ్‌లు, కోత నివారణా చర్యలు, బ్రేక్ వాటర్స్, పైపులైన్లు, లైట్‌హౌస్‌లు, నావిగేషన్ భద్రతా సదుపాయాలు, తీర ప్రాంత పోలీసు స్టేషన్ల ఏర్పాటు వంటి కార్యక్రమాలు
బి) అణు శక్తి శాఖ ప్రాజెక్టులు
సి) సామాజిక ప్రభావాలతో సహా ప్రభావాల మదింపు అధ్యయనం ఆధారంగా సాంప్రదాయేతర ఇంధన వనరుల ద్వారా విద్యుత్తును ఉత్పత్తి చేసే సౌకర్యాలు, సిఆర్‌జెడ్ -I (i) గా వర్గీకరించని ప్రాంతాలలో డీశాలినేషన్ ప్లాంట్‌ల ఏర్పాటు
డి) ఇప్పటికే అనుమతించిన ప్రకారం నవీ ముంబాయ్‌లో మాత్రమే గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్‌ను అభివృద్ధి చేయటం
ఇ) స్థానిక పట్టణ, దేశ ప్రణాళిక నియంత్రణలకు అనుగుణంగా జాలర్లు, స్థానిక ప్రజా సమూహాల నివాసాల పునర్నిర్మాణం, బాగుచేయించే పనులు

(ii) నెం.ఎస్.ఓ. 594 (ఇ) తేదీ 28 జులై 1989, 27 నవంబర్ 1989 వ తేదీ ఎస్.ఓ.నెం. 966 (ఇ), జిఎస్‌ఆర్ 1037, 5 డిసెంబర్ 1989 తేదీలతో పర్యావరణం మరియు అడవుల మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్‌లో పేర్కొన్న ప్రకారం చమురు నిల్వ హాండ్లింగ్ లేదా ఉత్పత్తి లేదా హానికర పదార్థాల తొలగింపు; క్రిందివి మినహా

ఎ) ఓడల నుంచి పోర్టులు, టెర్మినల్స్, రిఫైనరీల లోనికి లేదా వీటి నుంచి ఓడల లోనికి హానికర పదార్థాల బదిలీ
బి) ఈ ప్రకటనకు జత చేసిన అనుబంధం - 2 లో పేర్కొన్న ప్రకారం పెట్రోలియం ఉత్పత్తులు, లిక్విఫైడ్ నాచురల్ గ్యాస్‌ల స్వీకరణ, నిల్వ సౌకర్యాలు, పెట్రోలియం మరియు సహజ వాయువు మంత్రిత్వ శాఖకు చెందిన ఆయిల్ ఇండస్ట్రీ సేఫ్టీ

డైరెక్టరేట్ జారీ చేసిన మార్గదర్శకాలు, భద్రతా నియంత్రణలు, పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల అమలుకు లోబడి, ఇంకా కేంద్ర ప్రభుత్వ పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖ నియమ నిబంధనలకు లోబడి, సిఆర్‌జెడ్ - I (i) గా వర్గీకరించని ప్రాంతాల్లో లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ (ఎల్ఎన్‌జి) రీగ్యాసిఫికేషన్ కొరకు సౌకర్యాల కల్పన

సిఆర్‌జెడ్ I (i) గా వర్గీకరించని ప్రాంతాల లోని ఆ జోన్ లోనే ఎరువులు, అమ్మోనియా, ఫాస్ఫారిక్ ఆమ్లం, గంధకం, సల్ఫ్యూరిక్ యాసిడ్, నైట్రిక్ యాసిడ్, వంటి ఎరువుల ఉత్పత్తికి అవసరమైన ముడి పదార్థాల స్వీకరణ, నిల్వలకు సౌకర్యాల కల్పనకు కూడా అనుమతి ఉండాలి.

(iii) వేర్‌హౌసింగ్ తో సహా చేపల ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, విస్తరణ (అనుమతించిన ప్రాంతాల్లో సహజంగా చేపలను ఎండ బెట్టటం, హేచరీలను మినహాయించి);

(iv) భూమి పునరుద్ధరణ, గట్లునిర్మాణం, లేదా సముద్రపు నీటి సహజ ప్రవాహ గతిని మార్చటం, క్రిందివి మినహా, -
ఎ) పోర్టులు, హార్బర్‌లు, జెట్టీలు, వార్ఫ్‌లు, క్వేలు, స్లిప్ వేస్, బ్రిడ్జిలు, సీలింక్స్, స్టిల్ట్‌లపై రోడ్లు వంటి ఫోర్ షోర్ సదుపాయాలు, తీర ప్రాంత పోలీస్ స్టేషన్లు, రక్షణకు సంబంధించి డిఫెన్స్‌కు అవసరమైన హెలీపాడ్లు, నోటిఫికేషన్‌లో అనుమతించిన కార్యక్రమాలకు అవసరమైన ఇతర సదుపాయాల ఏర్పాటు, నిర్మాణం, ఆధునికీకరణ లేదా విస్తరణకు అవసరమైన నిర్మాణాలు
బి) పర్యావరణ ప్రభావాల అంచనా (ఇకపై ఇఐఎగా పేర్కొనటం జరుగుతుంది) అధ్యయనాలతో సహా ఇతర శాస్త్రీయ అధ్యయనాల ఆధారంగా భూక్షయం నివారణకు చర్యలు
సి) ఇఐఎ అధ్యయనాలతో సహా ఇతర శాస్త్రీయ అధ్యయనాల ఆధారంగా వాటర్ వేస్, ఛానల్స్ లేదా పోర్టుల నిర్వహణ లేదా శుభ్ర పర్చటం
డి) ఎంఓఇఎఫ్ నిర్దేశించిన ఏజెన్సీలు సూచించిన ప్రకారం శాండ్ బార్‌ల నివారణ చర్యలు, టైడల్ రెగ్యులేటర్ల ఏర్పాటు, తుపాను నీటి డ్రెయిన్‌లు లేదా ఉప్పు నీరు చొచ్చుకు రాకుండా నివారించే నిర్మాణాలు, మంచి నీటి రీఛార్జికి చర్యలు

(v) వ్యర్థాలు లేదా ఉద్గారాల తొలగింపునకు యూనిట్లు లేదా యంత్రాంగ ఏర్పాటు, విస్తరణ, అవసరమైన సౌకర్యాలు క్రింద పేర్కొన్నవి మినహాయించి, -
ఎ) నీరు (నివారణ, కాలుష్య నియంత్రణ) చట్టం, 1974 (6 ఆఫ్ 1974) క్రింద అనుమతి పొంది శుద్ధి చేసిన వ్యర్థాలను నీటిలోకి వదిలి పెట్టటం
బి) తుపాను నీటి డ్రైన్‌లు, పంపింగ్‌కు అవసరమైన అనుబంధ నిర్మాణాలు
సి) సిఆర్‌జెడ్ - I కాక సిఆర్‌జెడ్ ప్రాంతాలలో ఉన్న హోటళ్లు, బీచ్ రిసార్టులు, మానవ నివాసాల నుంచి వెలువడే వ్యర్థాలు, ఉద్గారాల శుద్ధి, తొలగింపు

(vi) పరిశ్రమలు, నగరాలు, పట్టణాలు, ఇతర మానవ నివాస ప్రాంతాల నుంచి వెలువడే వ్యర్థాలు, ఉద్గారాలను శుద్ధి చేయకుండా విడుదల చేస్తుంటే, అటువంటి పద్ధతులను తొలగించేందుకు నోటిఫికేషన్ వెలువడిన తేదీ నుంచి రెండు సంవత్సరాలకు మించకుండా, నిర్ణీత కాల వ్యవధిలో సంబంధిత అధికారులు పథకాలను అమలు చేయాలి.

(vii) నిర్మాణ సంబంధ వ్యర్థాలతో సహా నగర లేదా పట్టణ వ్యర్థాలను డంపింగ్ చేయటం, పారిశ్రామిక ఘన రూప వ్యర్థాలు, ఫ్లైయాష్ లను లాండ్ ఫిల్లింగ్ లేదా ఇతరాల నిమిత్తం వాడటం చేస్తుంటే నోటిఫికేషన్ వెలువడిన తేదీ నుంచి ఒక సంవత్సరం లోపుగా ఆ పద్ధతులను సంబంధిత అధికారులు నిలిపి వేయాలి.

సూచన: కేంద్ర పర్యావరణ, అడవుల మంత్రిత్వ శాఖ రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాలకు పేరాలు (v),(vi),(vii) లకు సంబంధించి కాల వ్యవధితో సహా కార్యాచరణ ప్రణాళికను రూపొందించటం, అమలు చేయటం, పర్యవేక్షణ లకు ప్రత్యేకంగా ఆదేశాలు జారీ చేస్తుంది.

(viii) రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర పాలిత పాలనా యంత్రాంగాలతో సంప్రదిస్తూ శాస్త్రీయ అధ్యయనాలు, ఇఐఎ నోటిఫికేషన్, 2006 ప్రకారం ఎంఓఇఎఫ్ గుర్తించిన వ్యూహాత్మక, రక్షణ ప్రాజెక్టులుగా వర్గీకరించినవి మినహా ఎక్కువగా క్షయానికి గురవుతున్న తీర ప్రాంతాలలో పోర్టు, హార్బరు ప్రాజెక్టులు

(ix) షాపింగ్, హౌసింగ్ కాంప్లెక్స్‌లు, హోటళ్లు, వినోద కార్యక్రమాల వంటి వ్యాపార కార్యకలాపాల నిమిత్తం రిక్లమేషన్

(x) ఇసుక, రాళ్లు, ఇతర పదార్థాల వెలికితీత, క్రిందివి మినహాయించి, -
ఎ) సిఆర్‌జెడ్ ప్రాంతాల వెలుపల లభ్యం కాని అరుదైన ఖనిజాలు
బి) చమురు, సహజ వాయువుల అన్వేషణ, వెలికితీత

(xi) హెచ్‌టిఎల్‌కు 200 మీటర్ల లోపు భూగర్భ జలం వెలికి తీయటం, నిర్మాణ కార్యక్రమాలు చేపట్టటం. క్రిందివి మినహా
ఎ) స్థానిక కమ్యూనిటీలు నివాసం ఉంటున్న ప్రాంతాలలో కేవలం వారి వినియోగ నిమిత్తం మాత్రమే.
(బి) 200 - 500 మీటర్ల జోన్‌లో త్రాగు నీరు, పండ్ల తోటల పెంపకం, వ్యవసాయం, ఫిషరీల నిమిత్తం మామూలు బావుల ద్వారా శారీరక శ్రమతో పొందినప్పుడు, ఇతర నీటి వనరులు అందుబాటులో లేనప్పుడు మాత్రమే అనుమతించటం జరుగుతుంది.

**గమనిక : సముద్రపు నీరు చొచ్చుకు వస్తున్న ప్రాంతాలలో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర పాలిత ప్రాంత పాలనా యంత్రాంగం నిర్దేశించిన అథారిటీ నియంత్రణలకు లోబడి అనుమతి ఇవ్వక పోవడం జరగవచ్చు.**

(xii) నోటిఫికేషన్‌లోని 8 వ పేరాలో పేర్కొన్నవి మినహాయించి సిఆర్‌జెడ్ - I లో నిర్మాణ కార్యక్రమాలు

(xiii) ఇసుక దిబ్బలు, కొండలు మార్పు చేయటం, సౌందర్యీకరణ, వినోదం నిమిత్తం లాండ్‌స్కేప్‌తో సహా సహజ లక్షణాలలో మార్పులు తీసుకు రావటం
(xiv) సముద్ర, తీర ప్రాంత పోలీసు స్టేషన్ల పెట్రోలింగ్, నిఘా కార్యక్రమాల నిమిత్తం అవసరమైన సదుపాయాలు

4. సిఆర్‌జెడ్ ప్రాంతంలో అనుమతించదగిన కార్యక్రమాల నియంత్రణ- పేరాగ్రాఫ్ -3 లో నిషేధించిన కార్యక్రమాలు మినహా ఇతర కార్యక్రమాలను క్రింద విధంగా నియంత్రించటం జరుగుతుంది.

(i) (ఎ) వాటర్ ఫ్రంట్ లేదా ఫోర్‌షోర్ సదుపాయాలు అవసరమైన కార్యక్రమాలకు మాత్రమే సిఆర్‌జెడ్‌లో క్లియరెన్స్ ఇవ్వటం జరుగుతుంది.
(బి) నోటిఫికేషన్‌లో పేర్కొన్న ప్రాజెక్టులు పర్యావరణ ప్రభావాల అంచనా (ఇఐఎ) నోటిఫికేషన్, 2006 (ఎస్.ఓ 1533 తేదీ 14 సెప్టెంబర్ 2006) పరిధి లోకి వచ్చినపుడు సంబంధిత రాష్ట్ర / కేంద్ర పాలిత తీర ప్రాంత నిర్వహణ అథారిటీ (ఇకపై సిజెడ్ఎంఎగా పేర్కొనటం జరుగుతుంది) సిఫార్సుల మేరకు ఇఐఎ నోటిఫికేషన్ క్రింద క్లియరెన్స్ మాత్రం అవసరం అవుతుంది.
(సి) ఈ నోటిఫికేషన్ లోని పేరా 8 లో పేర్కొన్న ప్రకారం సిఆర్‌జెడ్‌లో గృహ నిర్మాణ పథకాలు
(డి) సిఆర్‌జెడ్ II లో 20,000 చ.మీ నిర్మాణ విస్తీర్ణాన్ని మించిన కట్టడాలకు ఇఐఎ నోటిఫికేషన్, 2006కు లోబడి, 20,000 చ.మీ లోపు నిర్మాణ విస్తీర్ణం కలిగివున్న ప్రాజెక్టులకు సంబంధిత రాష్ట్ర లేదా కేంద్ర పాలిత ప్రణాళికాధికారులు ఈ నోటిఫికేషన్‌ను అనుసరించి సంబంధిత సిజెడ్ఎంఎ సిఫార్సులను పొంది అనుమతివ్వటం జరుగుతుంది. ఐఐఎ నోటిఫికేషన్, 2006 క్రింద పర్యావరణ అనుమతులు లేదా సంబంధిత ప్రణాళిక అధికార సంస్థ అనుమతులను ఇవ్వటానికి ముందు సంబంధిత సిజెడ్ఎంఎ సిఫార్సులు పొందటం తప్పనిసరి.
(ఇ)ప్రాజెక్టు ప్రభావిత ప్రజల అభిప్రాయాల సేకరణకు ముందస్తుగా పబ్లిక్ హియరింగ్ అవసరమైన ప్రాజెక్టులను ప్రత్యేక లేదా

సాధారణ ఉత్తర్వులను ఎంఓఇఎఫ్ జారీ చేయవచ్చు.

(ఎఫ్) పోర్టులు, హార్బర్లు, జెట్టీలు, వార్ఫ్‌లు, క్వేలు, స్లిప్‌వేలు, ఓడల నిర్మాణ యార్డులు, బ్రేక్ వాటర్స్, గ్రోయెన్స్, క్షయం నివారణ చర్యల నిమిత్తం నిర్మాణం మరియు ఆపరేషన్

(ii). క్రింది కార్యక్రమాలకు ఎంఓఇఎఫ్ నుంచి క్లియరెన్స్ అవసరం :-

(ఎ) ఇఐఎ నోటిఫికేషన్, 2006లో పేర్కొనని కార్యక్రమాలు

(బి) అణు శక్తి శాఖ ప్రాజెక్టుల కార్యక్రమాలకు అవసరమైన నిర్మాణాలు లేదా స్లిప్ వేస్, జెట్టీలు, వార్ఫ్‌లు, క్వేల వంటి ఫోర్‌షోర్ సదుపాయాలు అవసరమైన డిఫెన్స్ కార్యక్రమాలు; డిఫెన్స్ ప్రాజెక్టులలో వర్గీకరించిన ఆపరేషనల్ కాంపొనెంట్‌లు మినహా. నివాస భవనాలు, కార్యాలయ భవనాలు, ఆసుపత్రుల కాంప్లెక్స్‌లు, వ్యూహాత్మక, రక్షణ ప్రాజెక్టుల వర్క్‌షాప్‌లకు ఇఐఎ నోటిఫికేషన్, 2006కు లోబడి.

(సి) లైట్ హౌస్‌ల నిర్మాణం, నిర్వహణ

(డి) పైప్‌లైన్‌ల ఏర్పాటు, కన్వేయింగ్ వ్యవస్థల ఏర్పాటు, ట్రాన్స్‌మిషన్ లైన్‌ల ఏర్పాటు

(ఇ) చమురు, సహజ వాయువుల అన్వేషణ, వెలికితీత, సంబంధిత కార్యక్రమాలు, సదుపాయాలు

(ఎఫ్) ఫోర్‌షోర్‌లో ముడి పదార్థాల రవాణా సదుపాయాలు, కూలింగ్ వాటర్ ఇన్‌టేక్ సదుపాయాలు, శుద్ధి చేసిన వ్యర్థ జలాలు లేదా థర్మల్ పవర్ ప్లాంట్‌ల నుంచి వచ్చే కూలింగ్ వాటర్. పేరా 4 లోని (ఎఫ్), (జి), (హెచ్)ల వంటి ప్రాజెక్టుల కేటగరీలను ఎంఓఇఎఫ్ పేర్కొనవచ్చు.

(జి) అణు శక్తి శాఖ పేర్కొన్న ప్రకారం అరుదుగా లభించే ఖనిజాల మైనింగ్

(హెచ్) సాంప్రదాయేతర శక్తి వనరుల ద్వారా విద్యుత్తును ఉత్పత్తి చేసే సదుపాయాలు, డీశాలినేషన్ ప్లాంట్‌లు, వాతావరణ రాడార్‌ల సదుపాయాలు

(ఐ) భవనాలు కూల్చివేయడానికి, పునర్నిర్మించడానికి, (ఎ) పురాతత్వ, చారిత్రక ప్రాముఖ్యత కలిగిన కట్టడాలు/భవనాలు, (బి) వారసత్వ భవనాలు, ప్రజలు వినియోగిస్తున్న భవనాలు అంటే, ప్రార్థనాలయాలు, విద్యాలయాలు, వైద్యాలయాలు, సాంస్కృతిక కార్యకలాపాల కోసం ఉపయోగిస్తున్న భవనాలు

4.2 అనుమతించిన కార్యక్రమాల క్లియరెన్స్ విధానం : - ఈ నోటిఫికేషన్ పరిధి లోకి వచ్చే అన్ని ప్రాజెక్టులకు క్రింది విధానాల ప్రకారం క్లియరెన్స్ లభిస్తుంది.

(i) సిఆర్‌జెడ్ నోటిఫికేషన్ నుంచి ముందస్తు క్లియరెన్స్ కోరుతూ సంబంధిత రాష్ట్ర లేదా కేంద్ర పాలిత కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ అథారిటీకి క్రింది డాక్యుమెంట్లతో దరఖాస్తును సమర్పించాలి.

ఎ) ఫారం - I (నోటిఫికేషన్ లోని అనుబంధం -(iv))

బి) సముద్ర, భూ ప్రాంత ఇఐఎలతో సహా రాపిడ్ ఇఐఎ నివేదిక - 4 (సి), (డి)లలో పేర్కొన్న నిర్మాణ ప్రాజెక్టులు మినహా

సి) రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంత పాలనా యంత్రాంగాలతో సంప్రదింపులు శాస్త్రీయ అధ్యయనాల ఆధారంగా తక్కువ, మధ్యస్థ స్థాయి క్షయానికి కారణమయ్యే ప్రాజెక్టులుగా ఎంఓఇఎఫ్ గుర్తించిన వాటికి సంచిత అధ్యయనాలతో కూడిన సమగ్రమైన ఇఐఎ

డి) విపత్తుల నిర్వహణ నివేదిక, ప్రమాద అంచనా నివేదిక, నిర్వహణ ప్రణాళిక

ఇ) అధీకృత ఏజెన్సీ (పేరా 2లో సూచించిన ప్రకారం) 1:4000 స్కేలుపై డీమార్కేట్ చేసిన హెచ్‌టిఎల్, ఎల్‌టిఎల్‌లను సూచించే సిఆర్‌జెడ్ మాప్

ఎఫ్) పైన 'ఇ' లో సూచించిన మ్యాప్‌పై సూపర్ ఇంపోజ్ చేసిన ప్రాజెక్ట్ లేఅవుట్

జి) ప్రాజెక్టు చుట్టూ 7 కిలో మీటర్ల వ్యాసార్థంలో ఉన్న ప్రాంతాన్ని చూపుతూ సిఆర్‌జెడ్ మ్యాప్

హెచ్) సిఆర్‌జెడ్ -I,II,III,IV ప్రాంతాలతో పాటు ఇతర నోటిపై చేసిన జీవావరణ పరంగా సున్నితమైన ప్రాంతాలను సూచించే సిఆర్‌జెడ్ మ్యాపు

ఐ) ఉద్గారాలు, ఘన వ్యర్థాలు, మురికి నీరు వంటివి వెలువడే ప్రాజెక్టులకు  సంబంధిత రాష్ట్ర కాలుష్య నివారణ మండలి లేదా కేంద్ర పాలిత కాలుష్య నియంత్రణ కమిటీ నుంచి నిరభ్యంతర ధృవీకరణ పత్రం

(ii) సంబంధిత సిజెడ్ఎంఎ ఈ డాక్యుమెంట్లను అనుమతి పొందిన సిజెడ్ఎంపి, సిఆర్‌జెడ్ నోటిఫికేషన్ల ఆధారంగా పరిశీలించి, పూర్తి దరఖాస్తు అందిన నాటి నుంచి అరవై రోజుల లోపుగా సిఫార్సులను చేయాలి-
ఎ) ఇఐఎ నోటిఫికేషన్, 2006 పరిధి లోకి ప్రాజెక్టు వస్తే, ఎంఓఇఎఫ్ లేదా రాష్ట్ర పర్యావరణ ప్రభావాల అంచనా అథారిటీ (ఎస్ఇఐఎఎ)లకు
బి) ఇఐఎ నోటిఫికేషన్, 2006 వర్తించకుండా సిఆర్‌జెడ్ నోటిఫికేషన్ పేరా 4 (ii) పరిధి లోకి ప్రాజెక్టు వస్తే, పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖకు

(iii) పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖ లేదా ఎస్ఇఐఎఎ సంబంధిత సిజెడ్ఎంఎ సిఫార్సుల ఆధారంగా అనుమతులకు ప్రాజెక్టులను అరవై రోజుల లోగా పరిగణించాలి.

(iv) సిఆర్‌జెడ్ నోటిఫికేషన్ క్రింద ప్రాజెక్టుల నిర్మాణం, కార్యక్రమాల అమలుకు లభించిన క్లియరెన్స్, క్లియరెన్స్ ఇచ్చిన నాటి నుంచి అయిదు సంవత్సరాల వరకు వర్తిస్తుంది.

(v) క్లియరెన్స్ అనంతర పర్యవేక్షణ -
ఎ) పర్యావరణ అనుమతుల జారీ నియమ నిబంధనలకు అనుగుణంగా ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ అర్థ సంవత్సర కంప్లయెన్స్ నివేదికల హార్డ్ కాపీలను, సాఫ్ట్ కాపీలను సంబంధిత నియంత్రణాధికారులకు ప్రతి క్యాలండర్ సంవత్సరం 1 జూన్ న మరియు 1 డిసెంబర్ న అందజేయాలి. ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ సమర్పించిన నివేదికలు పబ్లిక్ డాక్యుమెంట్లుగా పరిగణించటం జరుగుతుంది. సంబంధిత సిజెడ్ఎంఎకు దరఖాస్తు చేసిన ఏ వ్యక్తికి అయినా ఈ నివేదికల కాపీలను ఇవ్వాలి.
బి) కాంప్లియన్స్ నివేదికలను సంబంధిత నియంత్రణాధికార సంస్థ వెబ్‌సైట్‌లో కూడా ఉంచటం జరుగుతుంది.

(vi) సిజెడ్ఎంఎల కార్యక్రమాలలో పారదర్శకతను పెంచేందుకు ప్రత్యేకంగా వెబ్‌సైట్‌ను ప్రారంభించే బాధ్యత సిజెడ్ఎంఎలపై ఉంటుంది. అజెండాలు, మినట్‌లు, తీసుకున్న నిర్ణయాలు, క్లియరెన్స్ లేఖలు, ఉల్లంఘనలు, తీసుకున్న చర్యలు, కోర్టు కేసుల, కోర్టు ఉత్తర్వుల వివరాలు, సంబంధిత రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రభుత్వాల అనుమతి పొందిన సిజెడ్ఎంపిల వివరాలను వెబ్‌సైట్‌లో ఉంచాలి.

5. తీర ప్రాంత నిర్వహణ ప్రణాళికల తయారీ
(i) సంబంధిత రాష్ట్ర లేదా కేంద్ర పాలిత ప్రాంత ప్రభుత్వాల ద్వారా తయారు చేసిన సిజెడ్ఎంపిలను ఎంఓఇఎఫ్ పొందవచ్చు.
(ii) సంబంధిత తీర ప్రాంత రాష్ట్ర లేదా కేంద్ర పాలిత ప్రభుత్వాలు పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖకు చెందిన నేషనల్ సెంటర్ ఫర్ సస్టయినబుల్ కోస్టల్ మేనేజ్‌మెంట్ (ఎన్‌సిఎస్‌సిఎం) తో సహా ప్రఖ్యాత జాతీయ శాస్త్రీయ సంస్థల సహకారంతో సిజెడ్ఎంపిలను సంబంధిత భాగస్వాములతో సంప్రదింపులు చేసి సిద్ధం చేయించాలి.
(iii) దేశం లోని తీర రేఖ పొడవునా పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖ సర్వే ఆఫ్ ఇండియా ద్వారా హాని రేఖను మ్యాపింగ్ చేయిస్తుంది. ఆటుపోట్లు, అలలు, సముద్ర మట్టం పెరుగుదల, తీర రేఖలో సంభవిస్తున్న మార్పులను పరిగణన లోకి తీసుకొంటూ హాని రేఖను నిర్ణయించటం జరుగుతుంది.
(iv) రానున్న యాభై మరియు వంద సంవత్సరాల కాలంలో ఆటుపోట్లు, అలలు, సముద్రమట్టం పెరుగుదల ద్వారా సంభవించగల ముప్పును కనుగొనేందుకు తీర రేఖకు సంబంధించిన కాంటూర్ మ్యాపింగ్‌ను హెచ్‌టిఎల్ నుంచి భూభాగం వైపు 7 కిలో మీటర్ల దూరం వరకు 0.5 మీటర్ల వ్యవధితో చేయటం జరుగుతుంది. గత శాటిలైట్ చిత్రాలు, ఇప్పటి తాజా శాటిలైట్ చిత్రాల చారిత్రిక సమాచారం ఆధారంగా తీర రేఖలో మార్పులను గుర్తించటం జరుగుతుంది.
(v) హాని రేఖ మ్యాపింగ్‌ను మాక్రో స్థాయి ప్రణాళికలకు 1 : 25, 000 స్కేలుతోను, స్థానిక స్థాయి మ్యాపింగ్ నిమిత్తం 1: 10,000 క్యాడస్ట్రల్ స్కేలుతోను చేయటం జరుగుతుంది. తీర ప్రాంతాల భూమి వినియోగ ప్రణాళికల తయారీలో హానిరేఖను పరిగణన లోకి తీసుకోవటం జరుగుతుంది.
(vi) తీర ప్రాంత రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాలు నోటిఫికేషన్ వెలువడిన ఇరవై నాలుగు నెలల లోపుగా ముసాయిదా సిజెడ్ఎంపిలను 1: 25,000 స్కేలు మ్యాప్‌పై అనుబంధం - I లో సూచించిన మార్గదర్శకాల ప్రకారం సిఆర్‌జెడ్ ప్రాంతాలను గుర్తించి, వర్గీకరించి, ప్రజల సంప్రదింపులతో సిద్ధం చేయాలి.

(vii) ముసాయిదా సిజెడ్ఎంపిలను రాష్ట్ర ప్రభుత్వాలు లేదా కేంద్ర పాలిత ప్రభుత్వాలు సంబంధిత సిజెడ్ఎంఎల మదింపు కోసం పర్యావరణ పరిరక్షణ చట్టం, 1986 లోని విధానాలకు లోబడి తగిన సంప్రదింపులు, సిఫార్సులతో సహా సమర్పించాలి.
(viii) రాష్ట్ర/ కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాల సిజెడ్ఎంఎ ముసాయిదా సిజెడ్ఎంపిలను భాగస్వాముల నుంచి అందిన అభ్యంతరాలు, సలహాలను జత చేసి, ఆరు నెలల లోగా కేంద్ర పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖకు సమర్పించాలి.
(ix) అన్ని విధాలుగా పూర్తి చేసిన సిజెడ్ఎంపిలు అందిన తేదీ నుంచి నాలుగు నెలల లోగా పరిశీలించి పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖ అనుమతి ఇవ్వాలి.
(x) అనుమతించిన సిజెడ్ఎంపిలలో పేర్కొన్న ప్రకారం అన్ని అభివృద్ధి కార్యక్రమాలను నోటిఫికేషన్ లోని నిబంధనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత పాలనా యంత్రాంగం, స్థానిక సంస్థలు, లేదా సంబంధిత సిజెడ్ఎంఎలు నియంత్రించాలి.
(xi) సిజెడ్ఎంపిలను సాధారణంగా అయిదు సంవత్సరాల లోపు సమీక్షించటం జరగదు. ఆ తర్వాత సిజెడ్ఎంపిలను సంబంధిత రాష్ట్ర / కేంద్ర పాలిత ప్రభుత్వాలు పై ప్రక్రియల ప్రకారం మ్యాపులను తిరిగి సమీక్షించవచ్చు.
(xii) సిఆర్‌జెడ్ నోటిఫికేషన్, 1991 క్రింద అనుమతి పొందిన సిజెడ్ఎంపిలు ఎంఓఇఎఫ్ ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా పొడిగించకపోతే, ఇరవై నాలుగు నెలల కాల వ్యవధి వరకు వర్తిస్తాయి.

6. సిఆర్‌జెడ్ నోటిఫికేషన్, 2011 అమలు -
ఎ) ఈ నోటిఫికేషన్ అమలుకు సంబంధించి పర్యావరణ (పరిరక్షణ) చట్టం, 1986 క్రింద సంక్రమించిన వాస్తవ లేదా డెలిగేట్ చేసిన అధికారాలు ఎంఓఇఎఫ్, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంత అడ్మినిస్ట్రేషన్, ఎన్‌సిజెడ్ఎంఎ, ఎస్‌సిజెడ్ఎంఎలకు ఉంటాయి.
బి) గౌరవనీయ సుప్రీంకోర్టు రిట్ పిటీషన్ 664 ఆఫ్ 1993 ఉత్తర్వుల ప్రకారం ఎన్‌సిజెడ్ఎంఎ, రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాల సిజెడ్ఎంఎల కాంపోజిషన్, కాల వ్యవధి, విధి విధానాలను ఎంఓఇఎఫ్ నోటిఫై చేసింది.
సి) రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాల సిజెడ్ఎంఎలు ఈ నోటిఫికేషన్ అమలు, పర్యవేక్షణ బాధ్యతను ప్రాథమికంగా వహిస్తాయి. రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంత ప్రభుత్వాలు జిల్లా మెజిస్ట్రేట్ అధ్యక్షతన, జాలర్లతో సహా స్థానిక తీర ప్రాంత కమ్యూనిటీలకు చెందిన ముగ్గురు ప్రతినిధులతో జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తాయి.
డి) సిఆర్‌జెడ్ నోటిఫికేషన్, 1991లోని ప్రొవిజన్‌ల ప్రకారం జాలర్లు, గిరిజనులతో సహా స్థానిక సాంప్రదాయ తీర ప్రాంత కమ్యూనిటీల నివాస యూనిట్లకు అనుమతి ఉన్నప్పటికీ, ఆ నోటిఫికేషన్ ప్రకారం సంబంధిత అథారిటీల నుంచి తుది అనుమతిని పొందని సందర్భంలో, సంబంధిత కేంద్ర పాలిత సిజెడ్ఎంఎలు వీటిని పరిగణన లోకి తీసుకొని, క్రింది నియమాలను అనుసరించి నివాస యూనిట్లను క్రమబద్ధీకరిస్తాయి : -
(i) వీటిని ఏ విధమైన వ్యాపార కార్యక్రమం నిమిత్తం వినియోగించకపోవటం
(ii) సాంప్రదాయేతర తీర ప్రాంత కమ్యూనిటీల వారికి వీటిని అమ్మకపోవటం, బదిలీ చేయకపోవటం

7. సిఆర్‌జెడ్ వర్గీకరణ - తీర ప్రాంతాలను, సముద్ర జలాలను సంరక్షించేందుకు సిఆర్‌జెడ్ ప్రాంతాలను క్రింది విధంగా వర్గీకరించటం జరిగింది.
(i) సిఆర్‌జెడ్ - I
A. తీర ప్రాంతాల పటిష్టతలో కీలక పాత్ర పోషించే జియోమార్ఫోలాజికల్ లక్షణాలతో జీవావరణపరంగా సున్నితమైన ప్రాంతాలు.
ఎ) మడ అడవులు- ఒకవేళ మడ అడవుల విస్తీర్ణం 1000 చదరపు మీటర్లకు మించితే, 50 మీటర్ల బఫర్ ప్రాంతాన్ని ఇవ్వటం జరుగుతుంది.
బి) కోరల్స్, కోరల్ రీఫ్స్, వాటితో ముడిపడి వున్న జీవ వైవిధ్యం
సి) ఇసుక దిబ్బలు
డి) జైవికంగా చురుకుగా ఉన్న మడ్‌ఫ్లాట్‌లు
ఇ) జాతీయ వనాలు, మెరైన్ పార్కులు, అభయారణ్యాలు, రిజర్వ్ అడవులు, వన్యప్రాణి ఆవాసాలు, వన్య ప్రాణి (సంరక్షణ) చట్టం, 1972 (53 ఆఫ్ 1972), అటవీ (సంరక్షణ) చట్టం, 1980 (69 ఆఫ్ 1980) లేదా పర్యావరణ (పరిరక్షణ) చట్టం, 1986 (29 ఆఫ్ 1986) ల క్రింద ఉండే ఇతర రక్షిత ప్రాంతాలు; బయోస్ఫియర్ రిజర్వ్‌లతో సహా

ఎఫ్) ఉప్పు నీటి కయ్యలు
జి) తాబేళ్ల గుడ్లు పెట్టే ప్రాంతాలు
హెచ్) హార్స్ షూ క్రాబ్ ఆవాసాలు
ఐ) సీగ్రాస్ బెడ్స్
జె) పక్షులు గుడ్లు పెట్టే ప్రాంతాలు
కె) పురాతత్వ, వారసత్వ సంపద ప్రాధాన్యత కలిగిన ప్రాంతాలు లేదా నిర్మాణాలు

బి. లో టైడ్ లైన్, హై టైడ్ లైన్‌ల మధ్య ఉన్న ప్రాంతాలు

(ii) సిఆర్‌జెడ్ -II
తీర రేఖ వరకు లేదా అతి సమీపం వరకు అభివృద్ధి చెందిన ప్రాంతాలు.
వివరణ : 'అభివృద్ధి చెందిన ప్రాంతం' అంటే, - మునిసిపాలిటీ పరిధి లోకి వచ్చిన ప్రాంతాలు, చట్ట పరంగా గుర్తించిన పట్టణ ప్రాంతాల పరిధి లోకి వచ్చే, గణనీయంగా నిర్మాణాలు ఉన్న, డ్రైనేజీ, అప్రోచ్ రోడ్లు, నీటి సరఫరా, సీవరేజి మెయిన్స్ వంటి ఇతర మౌలిక సదుపాయాలను కలిగి ఉన్న ప్రాంతాలు

(iii). సిఆర్‌జెడ్ -III
సిఆర్‌జెడ్ -I, సిఆర్‌జెడ్- II లకు చెందని, తక్కువ మార్పులకు లోనయిన ప్రాంతాలు. గ్రామీణ ప్రాంతాల లోని తీర ప్రాంతాలు (అభివృద్ధి చెందిన, చెందని), చెప్పుకోదగిన రీతిలో నిర్మాణాలు లేని, చట్టపరంగా పట్టణ ప్రాంతాలుగా గుర్తింపు పొందిన, మున్సిపాలిటీ పరిధి లోనికి వచ్చే ప్రాంతాలు.

(iv). సిఆర్‌జెడ్ -IV
ఎ) లో టైడ్ లైన్ నుంచి సముద్రం వైపునకు 12 నాటికల్ మైళ్ల దూరం వరకు ఉన్న ప్రాంతం.
బి) ఆటుపోట్ల ప్రభావానికి గురయ్యే జలాశయాల లోని నీటి వైశాల్యంతో కూడినది. సముద్రం వద్ద జలాశయపు ప్రారంభం నుంచి ఆటుపోట్ల ప్రభావం (సంవత్సరంలో పొడి ఋతువులో వేయికి అయిదు భాగాల చొప్పున కొలిచే పద్ధతిన) ఉన్నంత వరకు ఉన్న ప్రాంతం.

(v). సంక్లిష్టమైన తీర ప్రాంత పర్యావరణం, స్థానిక కమ్యూనిటీలు ఎదుర్కొనే సమస్యలకు సంబంధించి ప్రత్యేకంగా పరిగణించవలసిన ప్రాంతాలు
A) (i) గ్రేటర్ ముంబాయి మున్సిపాలిటీ పరిధి లోకి వచ్చే సిఆర్‌జెడ్ ప్రాంతం
(ii) బ్యాక్ వాటర్స్, బ్యాక్ వాటర్ ఐలాండ్‌లతో సహా కేరళ లోని సిఆర్‌జెడ్ ప్రాంతాలు
(iii) గోవా లోని సిఆర్‌జెడ్ ప్రాంతాలు
B) .పశ్చిమ బెంగాల్ లోని సుందర్‌బన్‌ల వంటి తీవ్రంగా దుర్బలమైన తీర ప్రాంతాలు (సివిసిఎ), పర్యావరణ (పరిరక్షణ) చట్టం, 1986 క్రింద జీవావరణ పరంగా సున్నితమైనవిగా గుర్తించిన, జాలర్లతో సహా తీర ప్రాంత కమ్యూనిటీల ప్రమేయంతో నిర్వహింపబడుతున్న ఇతర ప్రాంతాలు

8. ఈ నోటిఫికేషన్ క్రింద అనుమతించిన కార్యక్రమాల నియంత్రణకు నియమాలు, -
(i) వేర్వేరు సిఆర్‌జెడ్ విభాగాలలో అభివృద్ధి లేదా నిర్మాణ కార్యక్రమాలను సంబంధిత సిజెడ్ఎంఎలు క్రింది నియమాలకు అనుగుణంగా నియంత్రించాలి.
వివరణ : 'అప్పటికే ఉన్న' అనే పద వినియోగాన్ని అప్పటికే అమలులో ఉన్న లక్షణాలు, లేదా నియంత్రణలు, నియమాలుకు సంబంధించి, సిఆర్‌జెడ్ నోటిఫికేషన్ నోటిపై అయినప్పటికి, 19.2.1991 నాటికి అమలులో ఉన్న లక్షణాలు, లేదా నియంత్రణలు, నియమాలు అని అర్థం చేసుకోవాలి.

I. సిఆర్‌జెడ్ -I

(i) సిఆర్‌జెడ్ -1 లో క్రిందివి మినహా ఏ కొత్త నిర్మాణానికీ అనుమతి ఉండదు.
ఎ) అణు శక్తి విభాగానికి సంబంధించిన ప్రాజెక్టులు
బి) పైప్‌లైన్లు, ట్రాన్స్‌మిషన్ లైన్‌లతో సహా కన్వేయింగ్ వ్యవస్థలు
సి) సిఆర్‌జెడ్ -1 లో అనుమతించే కార్యక్రమాలకు అవసరమైన సదుపాయాలు
డి) భారతీయ వాతావరణ శాఖ తుపాను కదలికలను తెలుసుకొనేందుకు, పర్యవేక్షించేందుకు వీలుగా వాతావరణ రాడార్‌లను ఏర్పాటు చేయటం
ఇ) ఎల్‌టిఎల్, హెచ్‌టిఎల్‌ల మధ్య అలల ప్రవాహానికి అడ్డంకి కాకుండా ట్రాన్స్ హార్బర్ సీ లింక్, స్టిల్ట్‌లు, లేదా పిల్లర్‌లపై రోడ్ల నిర్మాణం
ఎఫ్) అప్పటికే అనుమతి ఇచ్చిన విధంగా, కేవలం నవీ ముంబాయిలో మాత్రం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్ పోర్టు అభివృద్ధి

(ii). ఎల్‌టిఎల్, హెచ్‌టిఎల్ ల మధ్య జీవావరణ పరంగా సున్నితం కాని, ప్రాధాన్యత లేని ప్రాంతాలు ఉన్నప్పుడు అవసరమైన భద్రత క్రింది వాటిని అనుమతించవచ్చు.
ఎ) సహజ వాయువు అన్వేషణ, వెలికితీత
బి) బయోస్ఫియర్ రిజర్వ్‌ల లోపల నివసిస్తున్న వారికి అవసరమైన డిస్పెన్సరీల నిర్మాణం, పాఠశాలలు, పబ్లిక్ రెయిన్ షెల్టర్, కమ్యూనిటీ టాయ్‌లెట్లు, బ్రిడ్జిలు, రోడ్లు, జెట్టీలు, నీటి సరఫరా, డ్రైనేజీ, మురికి నీటి కాల్వల వంటి వాటిని సంబంధిత సిజెడ్‌ఎంఎ నుంచి అనుమతి పొందిన తర్వాత అనుమతించవచ్చు.
(సి) హజార్డ్ జోన్ లోనికి వచ్చే ప్రాంతాల్లో అవసరమైన భద్రతా చర్యలను తీసుకొని అభివృద్ధి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వాలి.
డి) సముద్రపు నీటిని సూర్యరశ్మితో ఆవిరి చేయటం ద్వారా ఉప్పును తయారు చేయటం
ఇ) డీశాలినేషన్ ప్లాంట్‌లు
ఎఫ్) ఖాద్య తైలాలు, ఎరువులు, ఆహార ధాన్యాల వంటి హానికరం కాని రవాణా వస్తువులను నోటిఫైడ్ పోర్టులలో నిల్వ చేయటం
జి) అలల ప్రవాహానికి అడ్డంకి కాకుండా ట్రాన్స్ హార్బర్ సీ లింక్, స్టిల్ట్‌లు, లేదా పిల్లర్‌లపై రోడ్ల నిర్మాణం

II. సిఆర్‌జెడ్ -II

(i) ఉన్న రహదారుల నుంచి భూభాగం వైపునకు మాత్రమే భవనాలను అనుమతించటం జరుగుతుంది. లేదా అప్పటికే ఉన్న అధీకృత నిర్మాణాల నుంచి భూభాగం వైపునకు అనుమతించటం జరుగుతుంది.
(ii) అప్పటికే ఉన్న, లేదా ప్రతిపాదిత రహదారులు లేదా అధీకృత నిర్మాణాల నుంచి భూభాగం వైపునకు భవనాలను అమలులో ఉన్న స్థానిక పట్టణ, లేదా దేశ ప్రణాళికా నియంత్రణలకు లోబడి, అప్పటికే అమలులో ఉన్న ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ / ఫ్లోర్ ఏరియా రేషియాకు అనుగుణంగా అనుమతించాలి. అప్పటికే ఉన్న రోడ్ల నుంచి సముద్రం వైపునకు నిర్మించిన కొత్త రోడ్ల నుంచి భూభాగం వైపునకు భవనాలను నిర్మించేందుకు అనుమతిని ఇవ్వటం జరగదు.
(iii) ఉన్న ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ లేదా ఫ్లోర్ ఏరియా రేషియా నియమాలకు అనుగుణంగా, ప్రస్తుత వినియోగంలో ఏ విధమయిన మార్పులు లేనప్పుడు అధీకృత భవనాల పునర్నిర్మాణాన్ని అనుమతించవచ్చు.
(iv) నోటిఫికేషన్‌కు జత చేసిన అనుబంధం - II లో పేర్కొన్న ప్రకారం పెట్రోలియం ఉత్పత్తులు, లిక్విఫైడ్ నాచురల్ గ్యాస్‌ల స్వీకరణ, నిల్వలకు, లిక్విఫైడ్ నాచురల్ గ్యాస్ రీగ్యాసిఫికేషన్ సదుపాయాలను పేరా 3 లోని సబ్ పేరా (ii)లో పేర్కొన్న ప్రకారం ఇవ్వవచ్చు.
(v) డీశాలినేషన్ ప్లాంట్‌లు, అనుబంధ సదుపాయాలు
(vi) నోటిఫై చేసిన పోర్టులలో ఖాద్య తైలాలు, ఎరువులు, ఆహార ధాన్యాల వంటి హానికరం కాని కార్గో నిల్వ
(vii) సాంప్రదాయేతర శక్తి వనరుల నుంచి విద్యుత్‌ను ఉత్పత్తి చేసే సదుపాయాలు, సంబంధిత సదుపాయాలు

III. సిఆర్‌జెడ్ -III

A. సీ ఫ్రంట్ విషయంలో హెచ్‌టిఎల్ నుంచి భూభాగం వైపునకు 200 మీటర్ల దూరం వరకు ప్రాంతాన్ని, అలల ప్రభావానికి గురయ్యే జలాశయాల వెంట 100 మీటర్ల ప్రాంతాన్ని లేదా క్రీక్ వెడల్పు, వీటిలో ఏది తక్కువ అయితే దానిని 'అభివృద్ధి చేయకూడని ప్రాంతం' (ఎన్‌డిజెడ్)గా ప్రకటించాలి.

(i) నోటిఫై చేసిన పోర్టుల పరిధిలో ఉన్న ప్రాంతానికి ఎన్‌డిజెడ్ వర్తించదు.

(ii) ఈ జోన్‌లో ఏ విధమైన నిర్మాణాలను అనుమతించటం జరగదు. కేవలం అధీకృత నిర్మాణాల రిపేర్లు, పునర్నిర్మాణాన్ని అప్పటికే ఉన్న ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్, సాంద్రత, ప్లింత్ వైశాల్యాలకు మించకుండా నోటిఫికేషన్‌లో అనుమతించదగిన కార్యక్రమాల నిమిత్తం అనుమతించవచ్చు. జాలర్లతో సహా సాంప్రదాయ తీర కమ్యూనిటీల నివాస యూనిట్ల నిర్మాణం / పునర్నిర్మాణాన్ని సముద్ర తీరం వెంబడి హెచ్‌టిఎల్‌కు 100 నుంచి 200 మీటర్ల మధ్య రాష్ట్ర ప్రభుత్వం లేదా కేంద్ర పాలిత ప్రభుత్వం జాలర్లతో సహా సాంప్రదాయ తీర కమ్యూనిటీలను సంప్రదించి, విపత్తు నిర్వహణా ఏర్పాట్లు, పారిశుధ్య వసతులకు అవకాశం కల్పిస్తూ సమగ్ర ప్రణాళికలను రూపొందించి, సంబంధిత రాష్ట్ర లేదా కేంద్ర పాలిత సిజెడ్‌ఎంఎ ఎంఓఇఎఫ్ అనుమతి కోసం ఎన్‌సిజెడ్‌ఎంఎకు పంపినప్పుడు వాటికి అనుగుణంగా అనుమతించవచ్చు.

(iii). అయితే, ఎన్‌డిజెడ్‌లో ఈ క్రింది కార్యక్రమాలను అనుమతించవచ్చు -

(ఎ) వ్యవసాయం, పండ్ల తోటల పెంపకం, తోటలు, పచ్చిక మైదానాలు, ఉద్యాన వనాలు, క్రీడా స్థలాలు, అటవీకరణ

(బి) అణు శక్తి విభాగానికి చెందిన ప్రాజెక్టులు

(సి) అరుదుగా లభించే ఖనిజాల మైనింగ్

(డి) సముద్రపు నీటి నుంచి ఉప్పు తయారీ

(ఇ) పెట్రోలియం ఉత్పత్తులు, లిక్విఫైడ్ నాచురల్ గ్యాస్‌ల స్వీకరణ, నిల్వలకు సదుపాయాలను అనుబంధం - II లో పేర్కొన్న ప్రకారం ఇవ్వవచ్చు.

(ఎఫ్) పేరా -3 లోని సబ్ పేరా(2) లో పేర్కొన్న నిబంధనల ప్రకారం లిక్విఫైడ్ నాచురల్ గ్యాస్ రీగ్యాసిఫికేషన్ కొరకు సదుపాయాలను అనుమతించవచ్చు

(జి) సాంప్రదాయేతర శక్తి వనరుల నుంచి విద్యుదుత్పాదనకు సదుపాయాలు

(హెచ్) డీశాలినైజేషన్ ప్లాంట్‌ల ఏర్పాటుకు అవసరమైన ఫోర్‌షోర్ సదుపాయాలు, అనుబంధ సదుపాయాలు

(ఐ) వాతావరణ రాడార్లు

(జె) డిస్పెన్సరీలు, పాఠశాలలు, పబ్లిక్ రెయిన్ షెల్టర్లు, కమ్యూనిటీ టాయ్‌లెట్లు, బ్రిడ్జిలు, రహదారులు, జెట్టీలు, నీటి సరఫరాకు సదుపాయాల ఏర్పాటు, డ్రైనేజీ, సివరేజీ, స్మశానాలు, సెమెటేరియా, విద్యుత్ సబ్ స్టేషన్ల వంటి స్థానిక ప్రజలకు అవసరమైన సదుపాయాలను ఆయా సందర్భాలననుసరించి కేంద్ర ప్రభుత్వం లేదా సిజెడ్‌ఎంఎ అనుమతిని ఇవ్వవచ్చు.

(కె) ఇళ్ల నుంచి వచ్చే మురుగు నీటి శుద్ధి, తొలగింపుల నిమిత్తం యూనిట్ల నిర్మాణాన్ని సంబంధిత కాలుష్య నివారణ బోర్డులు లేదా కమిటీల ముందస్తు అనుమతితో చేపట్టవచ్చు.

(ఎల్) స్థానిక జాలర్ల కమ్యూనిటీలకు అవసరమైన చేపలను ఎండబెట్టే యార్డులు, వేలం హాళ్లు, వలలను బాగు చేసే యార్డులు, సాంప్రదాయ బోట్ల నిర్మాణ యార్డులు, ఐస్ ప్లాంట్, ఐస్ క్రషింగ్ యూనిట్‌లు, చేపల క్యూరింగ్ సదుపాయాల వంటివి.

(ఎం) అప్పటికే అనుమతించిన ప్రకారం కేవలం నవీ ముంబాయిలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధి

B. 200 మీటర్ల నుంచి 500 మీటర్ల వరకు ఉన్న ప్రాంతం-

(i) హెచ్‌టిఎల్ నుంచి 200 మరియు 500 మీటర్ల మధ్య అనుబంధం - III లో పేర్కొన్న మార్గదర్శకాలను అనుసరించి యాత్రికులు లేదా సందర్శకులకు వసతి కల్పించేందుకు హోటళ్లు లేదా బీచ్ రిసార్టులను నిర్మించేందుకు, ఖాళీ ప్లాట్‌ల అభివృద్ధి

(ii) పెట్రోలియం ఉత్పత్తులు, లిక్విఫైడ్ నాచురల్ గ్యాస్‌ల స్వీకరణ, నిల్వలకు సదుపాయాలను అనుబంధం -II లో పేర్కొన్న ప్రకారం ఇవ్వవచ్చు.

(iii) పేరా -3 లోని సబ్ పేరా (2) లో పేర్కొన్న నిబంధనల ప్రకారం లిక్విఫైడ్ నాచురల్ గ్యాస్ రీగ్యాసిఫికేషన్ కొరకు

సదుపాయాలను అనుమతించవచ్చు
(iv) ఖాద్య తైలాలు, ఎరువులు, ఆహార ధాన్యాల వంటి హానికరం కాని కార్గోను నోటిపై చేసిన పోర్టులలో నిల్వ చేయటం
(v) డీశాలినైజేషన్ ప్లాంట్‌ల ఏర్పాటుకు ఫోర్‌షోర్ సదుపాయాలు, అనుబంధ సదుపాయాలు
(vi) సాంప్రదాయేతర శక్తి వనరుల నుంచి విద్యుదుత్పాదనకు సదుపాయాలు
(vii) నివాస గృహాల నిర్మాణం లేదా పునర్నిర్మాణాన్ని సాంప్రదాయ హక్కుల ప్రకారం, అప్పటికే ఉన్న జాలర్ల గ్రామాలలో అనుమతించటం జరుగుతుంది. భవన నిర్మాణం లేదా పునర్నిర్మాణ అనుమతులు స్థానిక పట్టణ లేదా దేశ ప్రణాళికా నియమాలకు లోబడి మొత్తం నిర్మాణం ఎత్తు 9 మీటర్లను దాటకుండా, నిర్మాణం రెండు అంతస్తులకు (గ్రౌండ్+ ఒక అంతస్తు) మించకుండా ఉండాలి.
(viii)పబ్లిక్ రెయిన్ షెల్టర్లు, కమ్యూనిటీ టాయ్‌లెట్లు, నీటి సరఫరా, డ్రైనేజీ, సీవరేజీ, రోడ్లు, బ్రిడ్జిల వంటి వాటి నిర్మాణానికి సిజెడ్ఎంఎ అనుమతి ఇవ్వవచ్చు. ఆయా పంచాయతీలలో అత్యధిక భాగం సిఆర్‌జెడ్ పరిధి లోకి వచ్చి, సదుపాయాల నిర్మాణాల నిమిత్తం మరే ప్రాంతమూ అందుబాటులో లేకపోతే, పాఠశాలలు, డిస్పెన్సరీల వంటి వాటి నిర్మాణానికి కూడా ఇదే అథారిటీ అనుమతి ఇవ్వవచ్చు.
(ix) పైన పేర్కొన్న సబ్ పేరాగ్రాఫ్‌లు (vii), (viii) లను పరిగణన లోకి తీసుకొంటూ అప్పటికే ఉన్న అధీకృత భవనాల పునర్నిర్మాణం లేదా మార్పుచేర్పులకు అనుమతి ఇవ్వవచ్చు.
(x) అప్పటికే అనుమతించిన ప్రకారం కేవలం నవీ ముంబాయిలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టు అభివృద్ధి

IV) సిఆర్‌జెడ్ -IV ప్రాంతాలలో -,

స్థానిక కమ్యూనిటీలు సాంప్రదాయకంగా చేపలు పట్టటం, సంబంధిత ఇతర కార్యక్రమాలు మినహా సముద్రం, అలల ప్రభావానికి గురయ్యే జలాశయాలకు సంబంధించిన కార్యక్రమాలను క్రింద విధంగా నియంత్రించటం జరుగుతుంది : -

(ఎ) శుద్ధి చేయని మురికి నీరు, ఉద్గారాలు, బల్లాస్ట్ వాటర్, ఓడలను కడగటం ద్వారా వచ్చే వ్యర్థాలు, ఫ్లై యాష్ లేదా ఆక్వాకల్చర్ కార్యక్రమాల నుంచి వచ్చే వ్యర్థాలతో సహా ఏ ఘన వ్యర్థాలను వదిలేందుకు లేదా గుమ్మరించేందుకు అనుమతి లేదు. తీర ప్రాంత పట్టణాలు, నగరాల నుంచి వెలువడుతున్న మురికి నీటి శుద్ధికి సమగ్రమైన ప్రణాళికలను నోటిఫికేషన్ వెలువడిన తేదీ నుంచి సంవత్సరం లోపుగా సాంప్రదాయ జాలర్లు, సాంప్రదాయ తీర ప్రాంత కమ్యూనిటీల భాగస్వామ్యంతో రూపొందించి, అమలు చేయాలి.
(బి) చమురు, వాయువుల కోసం అన్వేషణ, డ్రిల్లింగ్, మైనింగ్, బోట్ హౌస్, షిప్పింగ్‌ల నుంచి వెలువడే కాలుష్యాలు
(సి) స్థానిక కమ్యూనిటీలు చేపలు పట్టటం, ఇతర సాంప్రదాయ సంబంధిత కార్యక్రమాలపై ఏ విధమైన ఆంక్షలు ఉండవు.

V). ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకోవలసిన ప్రాంతాలు?
1. గ్రేటర్ ముంబాయి మున్సిపాలిటీ పరిధి లోకి వచ్చే సిఆర్‌జెడ్
(i) మడ అడవుల క్షీణత, శుద్ధి చేయని వ్యర్థ జలాలు, ఘన రూప వ్యర్థాలను వదలటం కారణంగా తీర ప్రాంత జలాల కాలుష్యం వంటి పర్యావరణ అంశాలు, పేద ప్రజలకు మంచి ఇళ్ల సదుపాయాన్ని కల్పించవలసిన అవసరం, ఒకదానితో ఒకటి కలిసి వున్న ద్వీపాలలో తగిన ప్రత్యామ్నాయాలు లేకపోవటం వంటి పలు అంశాలను దృష్టిలో పెట్టుకొని గ్రేటర్ ముంబాయి లోని సిఆర్‌జెడ్ ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి క్రింది నియంత్రణలు అమలులో ఉంటాయి.

(A.) రోడ్ల నిర్మాణం - నోటిఫికేషన్ లోని పేరాగ్రాఫ్ 7 లోని సబ్ పేరాగ్రాఫ్ (1) ఎ లో సూచించిన సిఆర్‌జెడ్ -1 ప్రాంతాలలో కేవలం క్రింది కార్యక్రమాలను చేపట్టటం జరుగుతుంది.
(ఎ) గ్రేటర్ ముంబాయి అభివృద్ధి ప్రణాళికలో స్టిల్ట్‌లపై అలల ప్రవాహానికి అడ్డంకి కాని రీతిలో భూభాగం వైపు నిర్మాణానికి అనుమతి పొందిన రహదారులు, అప్రోచ్ రోడ్లు, మిస్సింగ్ లింక్ రోడ్లు సిఆర్‌జెడ్ - II నియమాలకు అనుగుణంగా, క్రింది షరతులతో అనుమతించటం జరుగుతుంది.
(i) మడ అడవుల ప్రాంతాలను గుర్తించి, రక్షిత అడవులుగా నోటిపై చేసి, వాటి సంరక్షణ, పరిరక్షణ చర్యలను చేపట్టటం

జరుగుతుంది.

(ii) నిర్మాణ ప్రక్రియలో దెబ్బతిన్న మడ చెట్ల సంఖ్యకు అయిదు రెట్లను నాటటం జరుగుతుంది.

B. సిఆర్‌జెడ్ ప్రాంతాలకు వెలుపల ఘన వ్యర్థాల తొలగింపు ప్రాంతాలను గుర్తించాలి. అప్పటికే ఉన్న సాంప్రదాయ ఘన వ్యర్థాల ప్రాంతాలను రెండు సంవత్సరాల లోపుగా సిఆర్‌జెడ్ ప్రాంతం వెలుపలకు తరలించాలి.

(iii) సిఆర్‌జెడ్ - II ప్రాంతాలలో -

(ఎ) నోటిఫికేషన్ వెలువడిన నాటికి (19.2.1991 నాటికి) అమలులో ఉన్న టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ రెగ్యులేషన్స్‌కు లోబడి, ఈ నోటిఫికేషన్‌లో పేర్కొనకపోతే, నోటిఫికేషన్ వెలువడిన 19.2.1991 తేదీ నాటికి ఉన్న అభివృద్ధి లేదా పునరభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలి.

(బి) మురికివాడల పునరావాస పథకాలు :

(1) గ్రేటర్ ముంబాయి ప్రాంతంలో అతిపెద్ద మురికివాడలలో లక్షలాది కుటుంబాలు దుర్భర పరిస్థితుల్లో జీవిస్తున్నారు. ఒక ప్రణాళిక లేకుండా, ఇరుకుగా ఉన్న ఈ మురికివాడల్లో మంచి నీరు, విద్యుత్తు, రహదారులు, డ్రైనేజీ వంటి ప్రాథమిక మౌళిక సదుపాయాలను పౌర సంస్థలు కల్పించలేకపోతున్నాయి. సహాయ, పునరావాస, తరలింపు కార్యక్రమాలను చేపట్టటంలో ఉండే ఇబ్బందుల కారణంగా తుపానులు, సునామీ ఉత్పాతాల వంటి ప్రమాదాలు సంభవించినప్పుడు తీర ప్రాంతాల లోని మురికివాడలకు ముప్పు ఎక్కువ.

(2) మురికివాడల నివాసితులకు భద్రమైన, గౌరవప్రదమైన నివాసాలను కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నేరుగా గానీ లేదా మహారాష్ట్ర హౌసింగ్ అండ్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (ఎంహెచ్ఎడిఎ), శివశాహి పునరావాసన్ ప్రకల్ప్ లిమిటెడ్ (ఎస్‌పిపిఎల్), ముంబాయి మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎంఎంఆర్‌డిఎ) వంటి సంస్థలతో కలిసి గానీ మురికివాడల పునరాభివృద్ధి పథకాలను క్రింది విధంగా అమలు చేయవచ్చు.

(i) ఈ పునరభివృద్ధి పథకాలను నేరుగా గానీ, జాయింట్ వెంచర్‌లుగా గానీ, లేదా పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్‌లు లేదా ఇతర మోడల్స్ ద్వారా గానీ రాష్ట్ర ప్రభుత్వం లేదా పారాస్టేటల్ సంస్థల వాటా 51 శాతానికి తగ్గకుండా చేపట్టవచ్చు.

(ii) సంబంధిత అథారిటీ అనుమతి ఇచ్చినప్పటి టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ రెగ్యులేషన్‌ల ప్రకారం పునరభివృద్ధి పథకాల ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ లేదా ఫ్లోర్ ఏరియా రేషియో ఉండాలి.

(iii) పైన సూచించిన (i), (ii) లకు లోబడి, చట్టబద్ధంగా క్రమబద్ధీకరించిన అద్దెదారులకు అక్కడే లేదా ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి, రాష్ట్ర ప్రభుత్వ నియమాలకు అనుగుణంగా ఇళ్లను కల్పించటం పునరభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్న ప్రాజెక్టు భాగస్వాముల బాధ్యత.

(సి) సురక్షితం కాని భవంతుల పునరభివృద్ధి :

1. గ్రేటర్ ముంబాయిలో సిఆర్‌జెడ్ ప్రాంతాలలో పాత పడిన, శిధిలమైన, సురక్షితం కాని భవంతులు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. ఇవి ఎంతో బలహీనంగా ఉండి విపత్తులను కలిగించేవిగా ఉన్నాయి. ఇలా గుర్తించిన భవనాల పునరభివృద్ధిని లేదా పునర్నిర్మాణాన్ని అత్యవసరంగా చేపట్టవలసి ఉంది.

2. క్రింది నియమాలు, రక్షిత చర్యల ప్రకారం ఈ ప్రాజెక్టులను చేపట్టాలి.

(i) నోటిఫికేషన్ వెలువడిన నాటికి గుర్తించిన ఇట్టి పునరభివృద్ధి లేదా పునర్నిర్మాణ ప్రాజెక్టులను ఆయా భవనాల యజమానుల ప్రమేయంతో లేదా ప్రైవేటు డెవలపర్‌లతో కలిపి నేరుగా లేదా జాయింట్ వెంచర్లుగా లేదా ఇతర మోడల్స్ ద్వారా, అమలులో ఉన్న నియమాలకు లోబడి చేపట్టాలి.

(ii) సంబంధిత అథారిటీ అనుమతి ఇచ్చినప్పటి టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ రెగ్యులేషన్‌ల ప్రకారం పునరభివృద్ధి పథకాల ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ లేదా ఫ్లోర్ ఏరియా రేషియో ఉండాలి.

(iii) పునరభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్న ప్రాజెక్టు సంస్థలు పునరభివృద్ధి లేదా పునర్నిర్మాణం జరుగుతున్న సమయంలో ఆయా భవనాల వాస్తవ అద్దెదారులకు పై 2 (i) నియమానికి అనుగుణంగా తగిన వసతిని కల్పించాలి.

(డి) ఈ నోటిఫికేషన్‌లో ఏదీ పేర్కొనని సందర్భంలో మురికివాడలు, శిధిల భవనాల అభివృద్ధి కార్యక్రమాలను ప్రాజెక్టు అమలు సంస్థ పారదర్శకంగా పేరా (బి), (సి)లలో సూచించిన ప్రకారం క్రింది చర్యలను తీసుకొంటూ చేపట్టాలి.

1. (i) సంబంధిత అథారిటీలు అనుమతి ఇచ్చిన పునరభివృద్ధి లేదా పునర్నిర్మాణ ప్రాజెక్టులకు సమాచార హక్కు చట్టం, 2005 వర్తిస్తుంది.

(ii). మహారాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదిస్తూ సిపిఐఓను, ఫస్ట్ అప్పిలేట్ అథారిటీని నియమిస్తూ ఎంఓఇఎఫ్ ఉత్తర్వులు ఇస్తుంది.

(iii) మురికివాడల పునరావాస పథకం వివరాలను, పూర్తి ప్రతిపాదనతో, అర్హులైన మురికివాడల నివాసితుల పేర్లతోను సమాచార హక్కు చట్టం, 2005 లోని సెక్షన్ 4 క్రింద మహారాష్ట్ర ప్రభుత్వానికి చెందిన తగిన అథారిటీ దానిని అనుమతించటానికి ఒక నెల ముందుగా వెల్లడి చేయాలి.

(iv) సబ్ పేరాగ్రాఫ్ V ఐటమ్ (iii) లోని సబ్ ఐటమ్ 'బి', మరియు 'సి'లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో ప్రాజెక్టులను అమలు చేస్తున్న సంస్థ సైట్ వద్ద, అమలు సంస్థ కార్యాలయం వద్ద పెద్ద నోటీసు బోర్డులపై అర్హులైన బిల్డర్ల పేర్లు, నిర్మించనున్న ఇళ్ళ సంఖ్య, అర్హులైన మురికివాడల నివాసితుల పేర్లు, ఫ్రీ సేల్ నిమిత్తం అందుబాటులో ఉన్న అదనపు ఏరియా వివరాలను ప్రదర్శించాలి.

(v) సబ్ పేరాగ్రాఫ్ V ఐటమ్ (iii) లోని సబ్ ఐటమ్ 'బి', మరియు 'సి'లకు సంబంధించి అభివృద్ధి చేస్తున్న ప్రాజెక్టులకు సమాచార హక్కు చట్టం, 2005 వర్తిస్తుందని ప్రాజెక్టు అమలు సంస్థ అంగీకరిస్తేనే, అనుమతి ఇవ్వటం జరుగుతుంది.

2. శిధిలమైన, సురక్షితం కాని భవనాల పునర్నిర్మాణ, మురికివాడల పునరావాస ప్రాజెక్టుల సామర్థ్య, ఆర్థిక ఆడిట్‌ల నిమిత్తం కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (సి అండ్ ఎజి) వద్ద నమోదయిన ఆడిటర్లను ఎంఓఇఎఫ్ చట్టపరమైన ఆడిటర్లుగా నియమిస్తుంది.

3. V (iii) లోని సబ్ ఐటమ్ బి, మరియు సిల ప్రాజెక్టుల అమలుకు సంబంధించి ఆర్కిటెక్టులు, ప్లానర్లు, ఇంజనీర్లు, సివిల్ సొసైటీ, స్థానిక పట్టణ సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాలకు చెందిన ప్రతినిధులతో హై లెవల్ ఓవర్‌సైట్ కమిటీని మహారాష్ట్ర ప్రభుత్వం క్రమానుగత సమీక్షార్థం ఏర్పాటు చేస్తుంది.

4. V (iii) లోని సబ్ ఐటమ్ బి, మరియు సిలకు సంబంధించిన ఇండివిడ్యువల్ ప్రాజెక్టులను చట్టపరంగా అర్హులైన మురికివాడల నివాసితులు లేదా శిధిల భవనాల చట్టపరమైన హక్కుదారుల, ప్రజాభిప్రాయాలకు అనుగుణంగా , ఇఐఎ నోటిఫికేషన్, 2006కు లోబడి చేపట్టటం జరుగుతుంది.

(ఇ) గ్రేటర్ ముంబాయి ప్రాంత 'గ్రీన్ లంగ్'ల సంరక్షణ నిమిత్తం సిఆర్‌జెడ్ -II లోని అభివృద్ధి ప్రణాళికలలో సూచించిన అన్ని బహిరంగ ప్రదేశాలు, ఉద్యానవనాలు, క్రీడా స్థలాలను సిఆర్‌జెడ్ - III లుగా, అంటే 'నో డెవలప్‌మెంట్ జోన్'గా వర్గీకరించటం జరుగుతుంది.

(ఎఫ్) 15% కంటే తక్కువ ఎఫ్ఎస్ఐ ఉన్న వాటిని వినోదం, లేదా క్రీడా సంబంధ కార్యక్రమాల నిమిత్తం పౌర సదుపాయాలు, స్టేడియం, జిమ్నాజియం వంటి వాటి అభివృద్ధికి అనుమతించటం జరుగుతుంది. ఇళ్లు, వాణిజ్య సముదాయాలను ఆ ఖాళీ ప్రదేశాలలో అనుమతించరు.

(జి) 1981 అభివృద్ధి ప్రణాళికలు లేదా సంబంధిత రికార్డులలో గుర్తించిన ప్రకారం కొలివాడ లేదా జాలర్ల సెటిల్‌మెంట్ ప్రాంతాలను మహారాష్ట్ర ప్రభుత్వం గుర్తించి సిఆర్‌జెడ్ III గా ప్రకటించి, స్థానిక టౌన్ మరియు కంట్రీ ప్లానింగ్ రెగ్యులేషన్‌లకు అనుగుణంగా ఆయా సెటిల్‌మెంట్‌లలో నివాస గృహాల నిర్మాణం, పునర్నిర్మాణం, అభివృద్ధి కార్యక్రమాలను అనుమతించటం జరుగుతుంది.

(హెచ్) రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన జాలర్ల కమ్యూనిటీలు లేదా ఇతర స్థానిక కమ్యూనిటీల నివాస గృహాల పునర్నిర్మాణం లేదా

రిపేరు పనులను పరిగణన లోకి తీసుకొని, ప్రాథాన్యతా క్రమంలో సంబంధిత అధారిటీలు స్థానిక టౌన్ మరియు కంట్రీ ప్లానింగ్ రెగ్యులేషన్‌లకు అనుగుణంగా అనుమతి ఇవ్వవచ్చు.

2. కేరళకు సిఆర్‌జెడ్

కేరళ రాష్ట్రంలో బ్యాక్ వాటర్, బ్యాక్ వాటర్ ఐలాండ్‌ల ప్రత్యేక తీర ప్రాంత వ్యవస్థను, రాష్ట్రం లోని తీర ప్రాంతాలలో స్థల పరిమితులను దృష్టిలో ఉంచుకొని సిఆర్‌జెడ్ లో క్రింద కార్యక్రమాలను నియంత్రించటం జరుగుతుంది.

(i) కేరళ లోని బ్యాక్ వాటర్స్‌లో ఉన్న అన్ని ద్వీపాలకు సిఆర్‌జెడ్ నోటిఫికేషన్ వర్తిస్తుంది.
(ii) బ్యాక్ వాటర్స్‌లోని అన్ని ద్వీపాలకు హై టైడ్ లైన్ నుంచి భూభాగం వైపునకు 50 మీటర్ల వెడల్పు సిఆర్‌జెడ్ ప్రాంతం ఉంటుంది.
(iii) హెచ్‌టిఎల్ నుంచి 50 మీటర్ల దూరంలోపు అప్పటికే ఉన్న స్థానిక కమ్యూనిటీల నివాస గృహాలను బాగు చేయటం, లేదా పునర్నిర్మించటం చేయవచ్చు. కొత్త నిర్మాణాలను చేపట్టటానికి వీలు లేదు.
(iv) హెచ్‌టిఎల్ నుంచి భూభాగం వైపు 50 మీటర్ల దూరాన్ని దాటి ఉన్న స్థానిక సమూహాల నివాస గృహాలను స్థానిక పంచాయతీల అనుమతితో నిర్మించవచ్చు.
(v) ఫిషింగ్ జెట్టీ, చేపలను ఎండబెట్టే యార్డులు, వలలను బాగు చేసే యార్డులు, సాంప్రదాయ విధానాలతో చేపలను ప్రాసెస్ చేయటం, బోట్లను నిర్మించే యార్డులు, ఐస్ ప్లాంట్లు, బోట్లను బాగు చేసే యార్డుల వంటి ఫోర్‌షోర్ సదుపాయాలను హెచ్‌టియల్ నుండి 50 మీటర్ల పరిధిలో చేపట్టవచ్చు.

3. గోవాకు సిఆర్‌జెడ్

గోవా రాష్ట్రం లోని ప్రత్యేక పరిస్థితులు, గత చరిత్ర, అభివృద్ధి దృష్ట్యా ప్రత్యేక కార్యక్రమాల నియంత్రణతో పాటు, క్రింది చర్యలను చేపట్టటం జరుగుతుంది.

(i) గోవా ప్రభుత్వం గోవా తీరం లో ఉన్న అన్ని జాలర్ల గ్రామాలను నోటిఫై చేయటంతో పాటు చేపలు పట్టటం, సంబంధిత అనుబంధ కార్యక్రమాలు అంటే, సాంప్రదాయ పద్ధతుల్లో చేపలను ప్రాసెస్ చేసే యార్డులు, బోటు నిర్మాణ యార్డులు, బోటు రిపేరు యార్డులు, వలలను బాగు చేసే యార్డులు, ఐస్ ప్లాంట్‌లు, ఐస్ స్టోరేజీ, వేలం హాళ్లు, జెట్టీల వంటి సదుపాయాలను సిఆర్‌జెడ్‌లో గ్రామ పంచాయతీల అనుమతితో చేపట్టవచ్చు.
(ii) స్థానిక కమ్యూనిటీల నిర్మాణాల పునర్నిర్మాణం, రిపేర్ పనులను సిఆర్‌జెడ్‌లో అనుమతించటం జరుగుతుంది.
(iii) సెప్టెంబర్ నుంచి మే నెలల మధ్య పూర్తిగా తాత్కాలికంగా, కొన్ని ఋతువులలో మాత్రమే స్థానిక కమ్యూనిటీలు ఏర్పాటు చేసే నిర్మాణాలు
(iv) ఆటుపోటు అలల ప్రభావానికి గురయ్యే, పర్యావరణ పరంగా సున్నితమైన లోతట్టు ప్రాంతాలయిన ఖజాన్ లాండ్‌లను గుర్తించి మ్యాప్ చేయాలి.
(v) ఖజానా ప్రాంతాల వెంబడి ఉండే మడ అడవులను సంరక్షించాలి. ఖజాన్ ప్రాంతాల సంరక్షణ లక్ష్యంగా నిర్వహణ ప్రణాళికను సిద్ధం చేయాలి. ఖజాన్ భూముల్లో ఎటువంటి అభివృద్ధి పనులను అనుమతించటం జరగదు.
(vi) తీరప్రాంతం, క్రీక్‌ల వెంబడి ఇసుక దిబ్బలు, బీచ్‌లను సర్వే చేసి మ్యాప్ చేయాలి. అటువంటి ఇసుక దిబ్బల ప్రాంతాల్లో ఎటువంటి కార్యక్రమాలను అనుమతించటం జరగదు.

(vii) మాండ్రెం, మోర్జిం, గాల్గిబా, అగొండా వంటి బీచ్‌లను తాబేళ్ల సంతానాభివృద్ధి ప్రాంతాలుగా గుర్తించి వన్య ప్రాణి సంరక్షణ

చట్టం, 1972 క్రింద వాటిని పరిరక్షించటం జరుగుతోంది. తాబేళ్లు గుడ్లు పెట్టే ఈ బీచ్‌లను సర్వే చేసి వాటి సంరక్షణ నిర్వహణ ప్రణాళికలను సిద్ధం చేయాలి.

(viii) తాబేళ్ల బ్రీడింగ్ ప్రాంతాల్లో సబ్ పేరాగ్రాఫ్ (vii) ప్రకారం ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలను అనుమతించరు.

4. (ఎ) తీవ్రంగా దుర్బలమైన తీర ప్రాంతాలు (సివిసిఎ) అయిన సుందర్‌బన్‌లు, జీవావరణ పరంగా ప్రాధాన్యత ఉన్న ఇతర గుర్తించిన ప్రాంతాలను జాలర్లతో సహా స్థానిక తీర ప్రాంత కమ్యూనిటీల ప్రమేయంతో నిర్వహించటం జరుగుతుంది.

(బి) మొత్తం సుందర్‌బన్ లోని మడ అడవుల ప్రాంతం, గుజరాత్ లోని గల్ఫ్ ఆఫ్ ఖంబాట్, గల్ఫ్ ఆఫ్ కచ్, మహారాష్ట్ర లోని మాల్వన్, ఆఛ్రా-రత్నగిరి, కర్నాటక లోని కార్వార్, కూండాపూర్, కేరళ లోని వెంబనాడ్, తమిళ నాడు లోని గల్ఫ్ ఆఫ్ మన్నార్, ఒరిస్సా లోని భీతర్‌కర్నికా, ఆంధ్ర ప్రదేశ్ లోని తూర్పు గోదావరి, కృష్ణా జిల్లాల లోని కోరింగా వంటి జీవావరణ పరంగా ప్రాధాన్యత ఉన్న ప్రాంతాలను గుర్తించి, తమ జీవనోపాధి నిమిత్తం ఆయా వనరులపై ఆధారపడే స్థానిక జాలర్లు, ఇతర కమ్యూనిటీలతో సంప్రదింపులు జరిపి, వాటిని తీవ్రంగా దుర్బలమైన తీర ప్రాంతాలు (సివిసిఎ)గా ప్రకటించటం జరుగుతుంది. తద్వారా తీర ప్రాంత వనరులు, ఆవాసాల సంరక్షణ, సుస్థిర వినియోగాన్ని ప్రోత్సహించటం జరుగుతుంది.

(సి) సివిసిఎ గుర్తింపు ప్రణాళిక, నోటిఫై చేయటం, అమలు ప్రక్రియలకు సంబంధించిన మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక తీర ప్రాంత కమ్యూనిటీలు, జాలర్లు, ఆయా ప్రాంతాల నివాసితులను సంప్రదిస్తూ ఎంఓఇఎఫ్ అభివృద్ధి చేసి నోటిఫై చేస్తుంది.

(డి) మడ అడవుల సంరక్షణ, నిర్వహణ, డిస్పెన్సరీలు, పాఠశాలలు, పబ్లిక్ రెయిన్ షెల్టర్లు, కమ్యూనిటీ టాయ్‌లెట్లు, బ్రిడ్జిలు, రోడ్లు, జెట్టీలు, నీటి సరఫరా, డ్రైనేజీ, సీవరేజ వంటి ప్రజా అవసరాలు, సముద్ర మట్టంలో పెరుగుదల వంటి వాటిని పరిగణన లోకి తీసుకుని సివిసిఎకు సంబంధించిన ఇంటిగ్రేటెడ్ మేనేజ్‌మెంట్ ప్లాన్‌ను రూపొందించటం జరుగుతుంది. పేరా 5 ప్రకారం ఐఎంపిలను రూపొందించి తీర ప్రాంత నిర్వహణ ప్రణాళికలను తయారు చేయటం జరుగుతుంది.

(ఇ) ఐఎంపిలను అనుమతించి నోటిఫై చేయటం జరిగే వరకు, డిస్పెన్సరీలు, పాఠశాలలు, పబ్లిక్ రెయిన్ షెల్టర్లు, కమ్యూనిటీ టాయ్‌లెట్లు, బ్రిడ్జిలు, రహదారులు, జెట్టీలు, నీటి సరఫరా, డ్రైనేజీ, సివరేజీ వంటి సాంప్రదాయ కుటుంబాలకు అవసరమైన సదుపాయాలను ఆయా సందర్భాలననుసరించి, జాలర్లతో సహా తీర ప్రాంత కమ్యూనిటీల అభిప్రాయాలను పరిగణిస్తూ సిజెడ్ఎంఎ అనుమతిస్తుంది.

**(ఎఫ్.నెం.11-83/2005 - I A - III)**

**జె.ఎం.మౌస్కర్, అదనపు కార్యదర్శి**

# తీర ప్రాంత నిర్వహణ ప్రణాళికల తయారీకి మార్గదర్శకాలు

I ఎ. హై టైడ్ లైన్ ను నిర్ధారించటం

1. హై టైడ్ లైన్ (హెచ్‌టిఎల్), లో టైడ్ లైన్ (ఎల్‌టిఎల్)లను కేంద్ర పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖ ఆమోదం పొందిన అధీకృత సంస్థలలో ఒకటైన నేషనల్ సెంటర్ ఫర్ సస్టయినబుల్ కోస్టల్ మేనేజ్‌మెంట్ (ఎన్‌సిఎస్‌సిఎం) సిఫార్సుల మేరకు నిర్ధారిస్తాయి.
2. ఎంఓఇఎఫ్ గుర్తించిన ఏజెన్సీలు 1: 25,000 స్కేలుతో తీర ప్రాంత నిర్వహణ (సిజెడ్‌ఎం) మ్యాప్‌లపై హెచ్‌టిఎల్ / ఎల్‌టిఎల్ లను నమోదు చేస్తాయి.
3. సిఆర్‌జెడ్‌ను నిర్ణయించేందుకు స్థానిక సంస్థల అధికారులు ఉపయోగించుకొనేందుకు స్థానిక స్థాయి సిజెడ్‌ఎం మ్యాపులను తయారు చేయటం జరుగుతుంది.
4. స్థానిక స్థాయి సిజెడ్‌ఎం మ్యాపులను కేడస్ట్రాల్ స్కేలుపై కేంద్ర ప్రభుత్వ అనుమతి పొందిన సిజెడ్‌ఎం మ్యాపులకు అనుగుణంగా చేయటం జరుగుతుంది.

బి. సిజెడ్‌ఎం మ్యాపుల తయారీ

5. సర్వే ఆఫ్ ఇండియా (ఎస్‌ఓఐ) నుంచి 1:25,000 స్కేలుతో ఉన్న బేస్ మ్యాపులను సేకరించటం జరుగుతుంది. 1:25,000 మ్యాపులు అందుబాటులో లేనప్పుడు, 1:50,000 మ్యాపులను బేస్ తయారు చేసేందుకు అనువుగా 1:25,000 స్కేలుకు పెద్దవిగా చేయటం జరుగుతుంది. ఈ మ్యాపులు క్రింద సూచించిన ప్రమాణాలకు అనుగుణంగా ఉంటాయి.

| | |
|---|---|
| యూనిట్ | : 7.5 మినట్స్ X 7.5 మినట్స్ |
| నంబరింగ్ | : సర్వే ఆఫ్ ఇండియా షీట్‌లలో నంబర్‌లు వేసే పద్ధతి |
| హారిజాంటల్ డాటం | : ఎవరెస్ట్ లేదా డబ్ల్యుజిఎస్ 84 |
| వెర్టికల్ డాటం | : సగటు సముద్ర మట్టం (ఎంఎస్ఎల్) |
| టోపోగ్రఫీ | : ఎస్‌ఓఐ మ్యాపుల లోని టోపోగ్రఫీని తాజా శాటిలైట్ చిత్రాలు లేదా ఏరియల్ ఫోటోగ్రాఫ్‌ల ఆధారంగా నవీకరించటం జరుగుతుంది. |

6. బేస్ మ్యాప్‌లపై మార్క్ చేసిన అత్యంత ఎత్తయిన నీటి మట్టం (హెచ్‌డబ్ల్యుఎల్), అతి తక్కువ నీటి మట్టం (ఎల్‌డబ్ల్యుఎల్) స్థాయిలను సిజెడ్‌ఎం మ్యాప్‌లకు బదిలీ చేయటం జరుగుతుంది.

7. క్షేత్ర స్థాయి లేదా శాటిలైట్ చిత్రాలు లేదా ఏరియల్ ఫోటోగ్రాఫ్‌ల లోని కోస్టల్ జియోమార్ఫలాజికల్ సిగ్నేచర్స్ ఆధారంగా హెచ్‌డబ్ల్యుఎల్ లేదా ఎల్‌డబ్ల్యుఎల్ లలో మార్పుచేర్పులు చేసి జిఆర్‌జెడ్ నోటిఫికేషన్‌కు అనుగుణంగా హెచ్‌టిఎల్ / ఎల్‌టిఎల్‌లను డీమార్కేట్ చేయటం జరుగుతుంది.

8. హెచ్‌టిఎల్  లేదా ఎల్‌టిఎల్‌లను గుర్తించటంలో క్రింద సూచించిన జియోమార్ఫలాజికల్ లక్షణాలను పరిగణించటం జరుగుతుంది.

శాండీ బీచ్‌ల విషయంలో భూమి వైపు క్రెస్ట్ (ఋతుసంబంధం)

రాళ్లు, హెడ్‌లాండ్‌లు, క్లిఫ్‌లు

సముద్రపు గోడలు  లేదా రివెట్‌మెంట్‌లు  లేదా ఎంబార్క్‌మెంట్‌లు

9.. హెచ్‌టిఎల్‌ను బట్టి 500 మీటర్లు, 200 మీటర్ల రేఖలను గుర్తించటం జరుగుతుంది.

10. హెచ్‌టిఎల్ (సిఆర్‌జెడ్ నోటిఫికేషన్‌లో నిర్వచించిన ప్రకారం) ఎల్‌టిఎల్ లను సిజెడ్‌ఎం మ్యాపులలో ఆటుపోట్ల ప్రభావానికి గురయ్యే జలాశయాల ఒడ్డు వెంట జియోమోర్ఫలాజికల్ సిగ్నేచర్‌లు  లేదా లక్షణాల ఆధారంగా గుర్తించటం జరుగుతుంది.

11. సిఆర్‌జెడ్ నోటిఫికేషన్‌ను అనుసరించి వేర్వేరు తీర ప్రాంత జోన్‌లను వర్గీకరించటం జరుగుతుంది.

12. సమాచార ఉప వర్గీకరణకు జాతీయ  లేదా అంతర్జాతీయ ప్రమాణ వర్ణాల కోడ్‌లను ఉపయోగించటం జరుగుతుంది.

సి. స్థానిక స్థాయి సిజెడ్‌ఎం మ్యాపులు

స్థానిక సంస్థలు, ఇతర ఏజెన్సీలు తీర ప్రాంత నిర్వహణ ప్రణాళికలను అమలు చేసేందుకు స్థానిక స్థాయి సిజెడ్‌ఎం మ్యాపులు ఉపయోగపడతాయి.

13. 1:3960 లేదా ఇందుకు దగ్గర స్కేలుతో ఉన్న క్యాడస్ట్రల్ (గ్రామ) మ్యాప్‌లను బేస్ మ్యాపులుగా వినియోగించటం జరుగుతుంది.

14. ప్రమాణ నియమాలకు అనుగుణంగా తయారు చేసిన ఈ మ్యాపులు రెవెన్యూ అధికారుల వద్ద అందుబాటు లో ఉంటాయి.

15.  హెచ్‌టిఎల్ (సిఆర్‌జెడ్ నోటిఫికేషన్‌లో నిర్వచించిన ప్రకారం), ఎల్‌టిఎల్ లను క్యాడస్ట్రల్ మ్యాపులలో తీర ప్రాంత జియోమోర్ఫలాజికల్ సిగ్నేచర్‌లు / లక్షణాల ఆధారంగా భౌతికంగా పరిశీలించి, కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన సిజెడ్‌ఎం మ్యాపులకు అనుగుణంగా గుర్తించటం జరుగుతుంది.

16. గుర్తించిన హెచ్‌టిఎల్ ను అనుసరించి 500 మీటర్లు, 200 మీటర్ల రేఖలను నిర్ధారించటం జరుగుతుంది.

17. హెచ్‌టిఎల్ (సిఆర్‌జెడ్ నోటిఫికేషన్, 1991 లో నిర్వచించిన ప్రకారం) ఎల్‌టిఎల్ లను సిజెడ్‌ఎం మ్యాపులలో ఆటుపోట్ల ప్రభావానికి గురయ్యే జలాశయాల ఒడ్డు వెంట జియోమోర్ఫలాజికల్ సిగ్నేచర్‌లు లేదా లక్షణాల ఆధారంగా గుర్తించటం జరుగుతుంది.

18. వర్గీకరణలను సిజెడ్‌ఎం ప్రణాళికల నుంచి స్థానిక స్థాయి సిజెడ్‌ఎం మ్యాపులకు బదిలీ చేయటం జరుగుతుంది.

19. సిజెడ్‌ఎం మ్యాపుల నుంచి చిహ్నాలను తీసుకోవటం జరుగుతుంది.

20. సిజెడ్‌ఎం మ్యాపులలో ఇచ్చిన వర్ణాల కోడ్‌లను ఉపయోగించటం జరుగుతుంది.

21.  కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన స్థానిక ఏజెన్సీలు క్యాడస్ట్రల్ మ్యాపుల డీమార్కేషన్ చేస్తాయి. సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు/ కేంద్ర పాలిత ప్రాంతాల తీర ప్రాంత నిర్వహణ అథారిటీల మార్గదర్శకత్వంలో స్థానిక ఏజెన్సీలు పని చేస్తాయి.

డి. హాని మ్యాపింగ్

II. సిఆర్‌జెడ్ ప్రాంతాల వర్గీకరణ

1. సిఆర్‌జెడ్ నోటిఫికేషన్ లోని 5 వ పేరాకు అనుగుణంగా సిఆర్‌జెడ్ I, II, III, IV,V  లను డీమార్కేట్ చేస్తూ సిజెడ్‌ఎం మ్యాప్‌లను తయారు చేయటం జరుగుతుంది.

2. ఆ ప్రాంత భూ వినియోగ ప్రణాళికలను సిజెడ్ఎం మ్యాప్‌లలో స్పష్టంగా పేర్కొనటంతో పాటు సిఆర్‌జెడ్ -1 ప్రాంతాలను తెలియజేయటం జరుగుతుంది. పేరా 7 (1) ఎ, మరియు బి లలో పేర్కొన్న సిఆర్‌జెడ్ -1 ప్రాంతాలన్నీ స్పష్టంగా పేర్కొనటంతో పాటు ప్రతి ఒక్క సిఆర్‌జెడ్-I ప్రాంతానికీ కలర్ కోడ్‌లను ఇవ్వటం జరుగుతుంది.

3. 1000 చదరపు మీటర్లకు మించిన వైశాల్యంతో ఉన్న మడ అడవుల వెంట బఫర్ జోన్‌లను వేరే రంగుతో సూచించటం జరుగుతుంది.

4. బఫర్ జోన్‌ను కూడా సిఆర్‌జెడ్ -I ప్రాంతంగా వర్గీకరించటం జరుగుతుంది.

5. కేంద్ర పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖ నిర్ధారించిన హెచ్ ని రేఖను 1:25,000 స్కేలు సిజెడ్ఎం మ్యాప్‌లపై, క్యాడస్ట్రల్ స్కేల్ మ్యాప్‌లపై సూపర్ ఇంపోజ్ చేయటం జరుగుతుంది.

6. మొత్తం ప్లాట్‌ల వైశాల్యంలో నిర్మాణం జరిగిన ప్లాట్‌లు 50 శాతం కంటే ఎక్కువ ఉన్న ప్రాంతాలు సిఆర్‌జెడ్ - II క్రిందకు వస్తాయి.

7. సిఆర్‌జడ్ -ప్రాంతాలలోని మత్స్యకార గ్రామాలు, మత్స్యకారుల సమష్టి ఆస్తులు, చేపలు పట్టే జట్టీలు, చేపలు ఎండపెట్టే స్థలాలు, ఎత్తైన దిమ్మెలు, ఐస్ ప్లాంట్లు, చేపలు పట్టడానికి అనువైన సదుపాయాలు. లేదా స్థానిక కమ్యూనిటీలకు వైద్యం, రోడ్లు, పాఠశాలలు మొదలైనటు వంటి సదుపాయాలను క్యాడస్ట్రల్ స్కేల్ మ్యాప్‌లపై సూచించాలి. విస్తరణ, ఇతర అవసరాలు, పారిశుధ్యం, భద్రత, విపత్తుల సన్నద్ధత వంటి ప్రాథమిక సేవలతో సహా తీర ప్రాంత జాలర్ల గృహ అవసరాల వివరాలతో రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికలు రూపొందించాలి.

8. హెచ్‌ని రేఖ, 500 మీటర్ల మధ్య లేదా 100 మీటర్లు లేదా భూభాగం వైపు క్రీక్ వెడల్పు ప్రాంతంలో పైన పేర్కొన్నవి కాక ఇతర అభివృద్ధి కార్యక్రమాలను అనుమతించటం జరగదు. జాలర్లతో సహా స్థానిక కమ్యూనిటీల నివాసాలు హెచ్‌ని రేఖకు సముద్రంవైపు ఉంటే, వాటిని తొలగించటం జరగదు. స్థానిక కమ్యూనిటీల అట్టి నివాసాలకు సహజ విపత్తుల నుంచి రక్షణను రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాలి.

9. నీటి వనరు సముద్రం, బ్యాక్ వాటర్, అఖాతం, క్రీక్, లాగున్‌లలో ఏదో తెలియజేస్తూ, సిఆర్‌జడ్ IV ప్రాంతంలోని నీటి వనరుల వివరాలను స్పష్టంగా పేర్కొనాలి. నీటి వనరులను ఈ విధంగా వర్గీకరించేందుకు నావికా హైడ్రోగ్రఫిక్ కార్యాలయం ఉపయోగించే పదాలను ప్రామాణికంగా తీసుకోవాలి.

10. జలాశయాలలో చేపలు పట్టే ప్రాంతాన్ని, చేపల సంతానోత్పత్తి ప్రాంతాలను స్పష్టంగా సూచించాలి.

11. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నిర్దేశించిన నీటి నాణ్యతా ప్రమాణాలు అనుసరించి, ఆ ప్రాంతంలోని జల కాలుష్యస్థాయిని పేర్కొనాలి.

12. సిఆర్‌జెడ్ -V ప్రాంతాలలో భూ వినియోగ మ్యాప్‌లను సిఆర్‌జెడ్ I, II, III, IV లను స్పష్టంగా పేర్కొంటూ తీర ప్రాంత నిర్వహణ ప్రణాళికలతో సూపర్ ఇంపోజ్ చేయాలి.

13. సముద్రం వైపునకు జరిగిన అధీకృత అభివృద్ధిని స్పష్టంగా తెలియజేయాలి.

14. సునామీలు, తుఫానులు, అలల తాకిడి నుంచి రక్షించడానికి, సహాయక చర్యలు చేపట్టడానికి తుఫాను ఆశ్రయ కేంద్రాలు, వర్షం నుంచి రక్షణ కేంద్రాలు, హెలిపాడ్‌లు, ఇతర మౌలిక సదుపాయాలైన రహదారుల నెట్‌వర్క్‌ని సిఎంజడ్ మ్యాప్‌లలో స్పష్టంగా సూచించాలి.

III. సిఆర్‌జెడ్ నోటిఫికేషన్ 1991కు అనుగుణంగా ఎంఓఇఎఫ్ అనుమతించిన సిజెడ్ఎంపిలు

సిఆర్‌జెడ్ నోటిఫికేషన్, 2011 క్రింద సిజెడ్ఎంపిలను తయారు చేస్తున్నప్పుడు, సిఆర్‌జెడ్ నోటిఫికేషన్, 1991 క్రింద అనుమతించిన సిజెడ్ఎంపిలను పోల్చిచూడటం జరుగుతుంది. సిఆర్‌జెడ్ నోటిఫికేషన్, 1991 క్రింద అనుమతించిన సిజెడ్ఎంపిలకు సిఆర్‌జెడ్ నోటిఫికేషన్, 2011 క్రింద తయారు చేసిన సిజెడ్ఎంపిలకు వ్యత్యాసం ఉంటే, సహేతుక కారణాలను సంబంధిత సిజెడ్ఎంఎ తెలియజేయాలి.

4. సిజెడ్ఎంపిపై ప్రజల అభిప్రాయాలు

ఎ) తయారు చేసిన ముసాయిదా సిజెడ్ఎంపి లకు ఎక్కువగా ప్రచారం కల్పించి, పర్యావరణ పరిరక్షణ చట్టం, 1986కు అనుగుణంగా సలహాలు, అభ్యంతరాలను స్వీకరించాలి.

బి) సిజెడ్ఎంపిలకు సంబంధించి అందిన సలహాలు, అభ్యంతరాలను అనుసరించి మార్పులు చేసి కేంద్ర పర్యావరణం,

అడవుల మంత్రిత్వ శాఖ ఆమోదాన్ని పొందాలి.

సి) ఆమోదం పొందిన సిజెడ్ఎంపి ని కేంద్ర పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖ వెబ్సైట్లో, సంబంధిత రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాల సిజెడ్ఎంఎల వెబ్సైట్లో పెట్టటం జరుగుతుంది. పంచాయతీ కార్యాలయాలు, జిల్లా కలెక్టర్ కార్యాలయాలలో హార్డ్ కాపీలను అందుబాటులో ఉంచటం జరుగుతుంది.

5.తీరప్రాంత యాజమాన్య ప్రణాళికల రివిజన్

1. ఏవైనా సందేహాలు తలెత్తినపుడు సంబంధిత రాష్ట్ర లేదా కేంద్ర పాలిత తీర ప్రాంత నిర్వహణ అథారిటీ ఆ విషయాన్ని నేషనల్ సెంటర్ ఫర్ సస్టయినబుల్ కోస్టల్ మేనేజ్మెంట్ కు తెలియజేయాలి. తాజా శాటిలైట్ చిత్రాలు, గ్రౌండ్ ట్రూతింగ్ ఆధారంగా సిజెడ్ఎంపిలను నేషనల్ సెంటర్ ఫర్ సస్టయినబుల్ కోస్టల్ మేనేజ్మెంట్ పరిశీలిస్తుంది.

2. మార్పులు చేసిన మ్యాప్లను కేంద్ర పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖకు రికార్డుల నిమిత్తం సమర్పించాలి.

అనుబంధం II

సిఆర్‌జెడ్ - I (ఎ) మినహా సిఆర్‌జెడ్‌లలో నిల్వ చేసేందుకు అనుమతి ఉన్న పెట్రోలియం, రసాయన ఉత్పత్తుల జాబితా

1. ముడి చమురు
2. లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్
3. మోటార్ స్పిరిట్
4. కిరోసిన్
5. ఏవియేషన్ ఇంధనం
6. హై స్పీడ్ డీజిల్
7. లూబ్రికేటింగ్ ఆయిల్
8. బ్యుటేన్
9. ప్రొపేన్
10. కంప్రెస్డ్ నాచురల్ గ్యాస్
11. నాఫ్థా
12. ఫర్నేస్ ఆయిల్
13. తక్కువ సల్ఫర్ ఉన్న హెవీ స్టాక్
14. లిక్విఫైడ్ నాచురల్ గ్యాస్
15. ఎరువులు, ఎరువుల తయారీకి వాడే ముడి పదార్థాలు

అనుబంధం - III

# కేంద్ర పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖ ముందస్తు అనుమతితో యాత్రికులు లేదా సందర్శకుల వసతి నిమిత్తం సిఆర్‌జెడ్ III , సిఆర్‌జెడ్ -II గా పేర్కొన్న ప్రాంతాలలో బీచ్ రిసార్టులు, హోటళ్ల అభివృద్ధికి మార్గదర్శకాలు

1. కేంద్ర పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖ ముందస్తు అనుమతితో యాత్రికులు లేదా సందర్శకుల వసతి నిమిత్తం సిఆర్‌జెడ్ -II, III గా పేర్కొన్న ప్రాంతాలలో బీచ్ రిసార్టులు, హోటళ్ల అభివృద్ధిని క్రింది నియమాల ప్రకారం చేపట్టవచ్చు

ఎ) హై టైడ్ లైన్ నుంచి భూభాగం వైపు 200 మీటర్ల పరిధిలో; లో టైడ్ లైన్, హై టైడ్ లైన్‌ల మధ్య ప్రాంతంలో ఏ విధమైన నిర్మాణాలను ప్రాజెక్టులో భాగంగా చేపట్టటానికి వీలు లేదు.

బి) ప్రతిపాదిత నిర్మాణాలు హాని రేఖకు ఆవల లేదా హై టైడ్ లైన్ నుంచి 200 మీటర్లకు అవతల, ఈ రెండింటిలో ఏది ఎక్కువైతే, ఆ విధంగా ఉండాలి.

సి) ప్రైవేట్ ఆస్థుల చుట్టూ చెట్లతో కూడిన లైవ్ ఫెన్సింగ్ లేదా బార్బ్‌డ్ వైర్ ఫెన్సింగ్‌ను ప్రజలు బీచ్ లోనికి వెళ్లేందుకు అడ్డం కాని రీతిలో ఉన్నప్పుడు అనుమతించవచ్చు.

డి) ఇసుక దిబ్బలను చదునుగా చేయటానికి వీలు లేదు

ఇ) క్రీడల నిమిత్తం గోల్ పోస్ట్‌లు, నెట్ పోస్ట్‌లు, లాంప్ పోస్ట్‌లు మినహా మరే ఇతర శాశ్వత నిర్మాణాలను అనుమతించటం జరగదు

ఎఫ్) ఆ ప్రాంతంలో భూగర్భ జల ప్రవాహంపై ప్రతికూల ప్రభావం ఏమీ ఉండదని రాష్ట్ర భూగర్భ జల అథారిటీ నుంచి నిరభ్యంతర పత్రాన్ని పొందినప్పుడు బేస్‌మెంట్ నిర్మాణానికి అనుమతి లభిస్తుంది.

జి) అట్టి నిరభ్యంతర పత్రాన్ని ఇచ్చే ముందు రాష్ట్ర భూగర్భ జల అథారిటీ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను పరిగణన లోకి తీసుకోవాలి.

హెచ్) 'నో డెవలప్‌మెంట్ జోన్' లో ఏ విధమైన నిర్మాణాలను అనుమతించనప్పటికీ, ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్‌ను లెక్కించేందుకు నో డెవలప్‌మెంట్ జోన్‌లో ఉన్న పోర్షన్‌తో సహా మొత్తం ప్లాట్ విస్తీర్ణాన్ని పరిగణించటం జరుగుతుంది.

ఐ) మొత్తం ప్లాట్ పరిమాణం 0.4 హెక్టార్ల కంటే తక్కువ ఉండకూడదు. అన్ని అంతస్తులలో విస్తీర్ణం ప్లాటు సైజులో 33 శాతానికి మించకూడదు. అంటే ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ 0.33 కి మించకూడదు. ఆరుబయట ప్రాంతాన్ని తగిన విధంగా లాండ్‌స్కేప్ చేసి, చెట్లను పెంచాలి.

జె) పరిసరాలలోని లాండ్ స్కేప్, నిర్మాణ శైలిని అనుసరించి నిర్మాణాలు చేపట్టాలి.

కె) మొత్తం నిర్మాణం ఎత్తు పై కప్పుపై అంచు వరకు లెక్కించినప్పుడు 9 మీటర్లకు మించకూడదు. రెండు అంతస్తులకు మించకూడదు (గ్రౌండ్ ఫ్లోర్, పైన ఒక ఫ్లోర్)

ఎల్) హై టైడ్ లైన్ నుంచి 200 మీటర్ల దూరం లోపు నుంచి భూగర్భ జలాన్ని తోడకూడదు. కేంద్ర లేదా రాష్ట్ర భూగర్భ జల బోర్డుల నియమాలకు లోబడి మాత్రమే 200 నుంచి 500 మీటర్ల జోన్ నుంచి నీటిని పొందవచ్చు.

ఎం) భవనాల స్ట్రక్చరల్ ఫౌండేషన్, ఈతకొలను మినహా ఇసుక వెలికితీత, ఇసుకను చదును చేయటం, తవ్వటం చేసేందుకు హై టైడ్ లైన్ నుంచి 500 మీటర్ల దూరం లోపు అనుమతి లేదు.

ఎన్) ప్రాజెక్టు ప్రాంతం నుంచి వచ్చే ఉద్గారాలు, ఘన రూప వ్యర్థాలను శుద్ధి చేసి విడుదల చేసినప్పుడు, శబ్ధ స్థాయి పరిమితుల వంటివి పర్యావరణ (పరిరక్షణ) చట్టం, 1986లో భాగంగా కేంద్ర, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండళ్లు, లేదా సంబంధిత అథారిటీలు నిర్ణయించిన ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి.

ఓ) ఉద్గారాలు, వ్యర్థాల శుద్ధికి తగిన ఏర్పాట్లను చేయాలి. శుద్ధి చేయని ఉద్గారాలు, ఘన వ్యర్థాలను నీళ్ల లోకి లేదా బీచ్ లోకి వదిలి పెట్టకుండా చూడాలి.

పి) ప్రజలు బీచ్ లోనికి వెళ్లేందుకు వీలుగా ఏ రెండు హోటళ్లు లేదా రిసార్టుల మధ్య అయినా కనీసం 20 మీటర్ల వెడల్పుతో

ఖాళీ ఉండేలా చూడాలి. ఈ గ్యాప్‌ల మధ్య దూరం 500 మీటర్ల కంటే తక్కువ కాకుండా చూడాలి.
క్యు) అటవీ భూములను అటవేతర కార్యక్రమాల నిమిత్తం ఉపయోగించటం ప్రాజెక్టులో భాగంగా ఉంటే, అటవీ (సంరక్షణ) చట్టం, 1980 ప్రకారం క్లియరెన్స్ పొందాలి. ఇతర కేంద్ర లేదా రాష్ట్ర చట్టాలకు లోబడి ప్రాజెక్టు అనుమతులు పొందాలి.
ఆర్) రాష్ట్ర లేదా కేంద్ర పాలిత టూరిజం శాఖ అనుమతులను పొంది ఉండాలి

II. పర్యావరణ పరంగా సున్నితమైన ప్రాంతాలలో (మెరైన్ పార్కులు, మడ అడవులు, కోరల్ రీఫ్‌లు, చేపల బ్రీడింగ్, స్పానింగ్ గ్రౌండ్‌లు, వన్యప్రాణి ఆవాసాలు, కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు నోటిఫై చేసే ఇతర ప్రాంతాలు) బీచ్ రిసార్టులు లేదా హోటళ్ల నిర్మాణానికి అనుమతి లేదు.

అనుబంధం - **IV**

## సిఆర్‌జెడ్ నోటిఫికేషన్ వర్తించే ప్రాజెక్టులకు క్లియరెన్స్ కోరేందుకు ఫారం -I

ప్రాథమిక సమాచారం:

ప్రాజెక్టు పేరు :

పరిశీలనలో ఉన్న ప్రాంతం /సైట్ ప్రత్యామ్నాయాలు :

ప్రాజెక్టు పరిమాణం (మొత్తం విస్తీర్ణం):

ప్రాంత సిఆర్‌జెడ్ వర్గీకరణ:

ప్రాజెక్టు అంచనా వ్యయం:

కాంటాక్ట్ సమాచారం :

### II. **కార్యక్రమం**

I. ప్రాజెక్టు నిర్మాణం, ఆపరేషన్ లేదా డీకమిషనింగ్ ఆ ప్రాంతంలో కలిగించే భౌతికమైన మార్పులు (టోపోగ్రఫీ, భూమి వినియోగం, జలాశయాల్లో మార్పుల వంటివి)

| క్రమ సంఖ్య | సమాచారం / చెక్ లిస్ట్ ఖరారు | అవును / కాదు | వివరాలు (పరిమాణం / రేట్లు వంటివి సుమారుగా, సమాచార మూలాలతో |
|---|---|---|---|
| 1.1 | భూమి వినియోగంలో తీవ్రతతో సహా (స్థానిక భూ వినియోగ ప్రణాళికతో పోల్చి) భూమి వినియోగం, లాండ్ కవర్, టోపోగ్రఫీలో శాశ్వత, తాత్కాలికంగా వచ్చే మార్పులు | | |
| 1.2 | అనుమతించిన తీర ప్రాంత నిర్వహణ ప్రణాళిక ప్రకారం సిఆర్‌జెడ్ వర్గీకరణ వివరాలు | | |
| 1.3 | సిఆర్‌జెడ్ -1 ప్రాంతాల్లో ఉందా? | | |
| 1.4 | సిఆర్‌జెడ్ -1 ప్రాంతాల నుంచి ఎంత దూరం? | | |
| 1.5 | పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖ మ్యాప్ చేసిన హాని (హజార్డ్) జోన్‌లో ఉందా? | | |
| 1.6 | తుపాను, సునామీ, టైడల్ సర్జ్ సబ్‌డక్షన్, భూకంపాలు వచ్చే ప్రాంతంలో ఉందా? | | |

| | | | |
|---|---|---|---|
| 1.7 | ఉప్పు నీరు చొచ్చుకు వచ్చే ప్రాంతమా? | | |
| 1.8 | ఉన్న భూమి, వృక్ష సమూహం, భవనాల క్లియరెన్స్ | | |
| 1.9 | కొత్త భూ వినియోగాలను సృష్టిస్తుందా? | | |
| 1.10 | నిర్మాణ పూర్వ పరిశోధనలు, ఉదా: బోర్ హోల్, సాయిల్ టెస్టింగ్ | | |
| 1.11 | నిర్మాణ పనులు | | |
| 1.12 | కూల్చివేత పనులు | | |
| 1.13 | నిర్మాణ పనులకు తాత్కాలిక సైట్లు లేదా నిర్మాణ కార్మికుల కోసం ఇళ్లు | | |
| 1.14 | భూమిపై భవనాలు, నిర్మాణాలు లేదా లీనియర్ నిర్మాణాలు, కట్, ఫిల్ లేదా ఎక్స్‌కవేషన్ల వంటి ఎర్త్ వర్క్‌లు | | |
| 1.15 | మైనింగ్, టన్నెలింగ్ వంటి భూగర్భ పనులు | | |
| 1.16 | రిక్లమేషన్ పనులు | | |
| 1.17 | డ్రెడ్జింగ్, రిక్లమేషన్ / లాండ్ ఫిల్లింగ్ / డ్రెడ్జిడ్ మెటీరియల్ తొలగింపు | | |
| 1.18 | ఆఫ్‌షోర్ నిర్మాణాలు | | |
| 1.19 | ఉత్పత్తి ప్రక్రియలు | | |
| 1.20 | గూడ్సు లేదా మెటీరియల్ నిల్వ సదుపాయాలు | | |
| 1.21 | ఘన రూప వ్యర్థాలు, ద్రవ రూప వ్యర్థాల శుద్ధి సదుపాయాలు | | |
| 1.22 | ఆపరేషనల్ కార్మికుల కోసం దీర్ఘకాలిక ఇళ్ల సదుపాయాలు | | |
| 1.23 | నిర్మాణ సమయంలో లేదా ఆపరేషన్ సమయంలో కొత్త రోడ్లు, రైలు, సముద్ర రవాణా | | |
| 1.24 | కొత్త లేదా మార్చిన రూట్లు మరియు స్టేషన్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులతో సహా కొత్త రోడ్లు, ఎయిర్ వాటర్ బోర్న్ లేదా ఇతర రవాణా సదుపాయాలు | | |
| 1.25 | ఉన్న రవాణా మార్గాల మూసివేత లేదా దారి మళ్లింపు లేదా ట్రాఫిక్ కదలికలలో మార్పులకు దారి తీసే మౌలిక సదుపాయాలు | | |
| 1.26 | కొత్త లేదా డైవర్ట్ చేసిన ట్రాన్స్‌మిషన్ లైన్లు, పైపు లైన్లు | | |
| 1.27 | నీటి ప్రవాహాల లేదా ఆక్విఫర్‌ల హైడ్రాలజీకి సంబంధించి ఇంపొండ్‌మెంట్, డామింగ్, కల్వర్టింగ్, రీఅలైన్‌మెంట్ లేదా ఇతర మార్పులు | | |
| 1.28 | ప్రవాహాలు లేదా నదుల క్రాసింగ్ | | |
| 1.29 | భూగర్భ లేదా ఉపరితల నీటి వనరుల నుంచి నీరు తోడటం లేదా బదిలీ | | |
| 1.30 | జలాశయాల్లో మార్పులు, లేదా భూ ఉపరితల డ్రైనేజ్ లేదా రన్‌ఆఫ్‌ను ప్రభావితం చేయటం | | |
| 1.31 | సిబ్బంది, నిర్మాణ సామగ్రి, ఆపరేషన్, డీకమిషనింగ్ సామగ్రి రవాణా | | |
| 1.32 | పర్యావరణంపై ప్రభావం చూపే దీర్ఘకాలిక డిస్‌మాంట్లింగ్ లేదా డీ కమిషనింగ్ లేదా రెస్టోరేషన్ పనులు? | | |
| 1.33 | డీకమిషనింగ్ సందర్భంగా పర్యావరణంపై ప్రభావం చూపే కొనసాగుతున్న పనులు | | |
| 1.34 | తాత్కాలికంగా లేదా శాశ్వతంగా ఆ ప్రాంతానికి వచ్చే జనాభా | | |
| 1.35 | విదేశీ జాతుల ప్రవేశం | | |
| 1.36 | స్థానిక జాతుల లేదా జన్యు వైవిధ్య నష్టం | | |
| 1.37 | ఇతర చర్యలు | | |

2. ప్రాజెక్టు నిర్మాణం లేదా నిర్వహణ నిమిత్తం ఉపయోగించే సహజ వనరులు (భూమి, నీరు, శక్తి, సామగ్రి, ముఖ్యంగా పునరుద్ధరింప వీలు లేనివి లేదా తక్కువగా అందుబాటులో ఉన్నవి)

| క్రమ సంఖ్య | సమాచారం / చెక్ లిస్ట్ ఖరారు | అవును / కాదు | వివరాలు (పరిమాణం / రేట్లు వంటివి సుమారుగా, సమాచార మూలాలతో |
|---|---|---|---|
| 2.1 | భూమి, ముఖ్యంగా అభివృద్ధి చెందని లేదా వ్యవసాయ భూమి (హెక్టార్లలో) | | |
| 2.2 | నీరు (మూలం, పోటీపడే వినియోగదారులు) యూనిట్: కెఎల్‌డి లలో | | |
| 2.3 | ఖనిజాలు (ఎంటి) | | |
| 2.4 | నిర్మాణ సామగ్రి - రాళ్లు, అగ్రిగేట్స్, ఇసుక / మట్టి (మూలం - ఎంటి లలో) | | |
| 2.5 | అడవులు, కలప (మూలం - ఎంటి లలో) | | |
| 2.6 | శక్తి విద్యుత్తు, ఇంధనాలతో సహా - (మూలం, పోటీ పడే వినియోగదారులు) యూనిట్: ఇంధనం (ఎంటి), విద్యుత్తు (ఎండబ్ల్యు) | | |
| 2.7 | ఇతర సహజ వనరులు (తగిన ప్రామాణిక యూనిట్లను ఉపయోగించండి) | | |

3. మానవారోగ్యానికి, పర్యావరణానికి హాని కలిగించే లేదా మానవారోగ్యానికి హాని కలిగిస్తాయని భావించే వినియోగం, నిల్వ, రవాణా, హాండ్లింగ్, పదార్థాల తయారీ

| క్రమ సంఖ్య | సమాచారం / చెక్ లిస్ట్ ఖరారు | అవును / కాదు | వివరాలు (పరిమాణం / రేట్లు వంటివి సుమారుగా, సమాచార మూలాలతో |
|---|---|---|---|
| 3.1 | ఎంఎస్ఐహెచ్‌సి నియమాల ప్రకారం మానవారోగ్యానికి లేదా పర్యావరణానికి (వృక్షాలు, జంతువులు, నీటి సరఫరా) హాని కలిగించే పదార్థాలు లేదా మెటీరియల్ | | |
| 3.2 | వ్యాధులు సంభవించటంలో మార్పులు, లేదా వ్యాధి వ్యాప్తిలో మార్పులు (ఉదా: కీటకాలు లేదా నీళ్ల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులు) | | |
| 3.3 | ప్రజా సంక్షేమం పై ప్రభావం. ఉదా: జీవన పరిస్థితుల్లో మార్పులు | | |
| 3.4 | ప్రాజెక్టు కారణంగా ప్రభావితులయ్యే బలహీన ప్రజలు. ఉదా: ఆసుపత్రి రోగులు, పిల్లలు, వృద్ధులు | | |
| 3.5 | స్థానిక కమ్యూనిటీలు, జాలర్లు, వారి జీవనోపాధి, సాంప్రదాయక స్థానిక కమ్యూనిటీల నివాస గృహాలపై ప్రభావం చూపే ఇతర కారణాలు | | |

4. నిర్మాణం, నిర్వహణ, లేదా డీకమిషనింగ్ సందర్భంగా వెలువడే ఘన రూప వ్యర్థాలు (నెలకు మెట్రిక్ టన్నులలో)

| క్రమ సంఖ్య | సమాచారం / చెక్ లిస్ట్ ఖరారు | అవును / కాదు | వివరాలు (పరిమాణం / రేట్లు వంటివి సుమారుగా, సమాచార మూలాలతో |
|---|---|---|---|
| 4.1 | వ్యర్థాలు, ఎక్కువ భారం కావటం లేదా వ్యర్థాల మైనింగ్ | | |
| 4.2 | మున్సిపల్ వ్యర్థాలు (గృహ సంబంధ లేదా వాణిజ్య వ్యర్థాలు) | | |
| 4.3 | హానికర వ్యర్థాలు (హానికర వ్యర్థాల నిర్వహణ నియమాల ప్రకారం) | | |
| 4.4 | ఇతర పారిశ్రామిక ప్రక్రియల వ్యర్థాలు | | |
| 4.5 | అదనంగా మిగిలిన ఉత్పత్తులు | | |
| 4.6 | సీవేజ్ స్లడ్జ్ లేదా ఇతర వ్యర్థాల శుద్ధి తర్వాత మిగిలిన స్లడ్జ్ | | |
| 4.7 | నిర్మాణం లేదా కూల్చివేత వ్యర్థాలు | | |
| 4.8 | అవసరమైన యంత్రాలు లేదా పరికరాల వ్యర్థాలు | | |
| 4.9 | కలుషితమైన మృత్తికలు లేదా ఇతర సామగ్రి | | |
| 4.10 | వ్యవసాయ వ్యర్థాలు | | |
| 4.11 | ఇతర ఘన వ్యర్థాలు | | |

5. గాలి లోకి విడుదల అయ్యే కలుషితాలు లేదా హానికారక, విష పూరిత లేదా నాక్సియస్ పదార్థాలు (గంటకు కిలోగ్రాములలో)

| క్రమ సంఖ్య | సమాచారం / చెక్ లిస్ట్ ఖరారు | అవును / కాదు | వివరాలు (పరిమాణం / రేట్లు వంటివి సుమారుగా, సమాచార మూలాలతో |
|---|---|---|---|
| 5.1 | స్టేషనరీ లేదా మొబైల్ వనరుల నుంచి వచ్చే శిలాజ ఇంధనాలను మండించటం వలన వచ్చే కలుషితాలు | | |
| 5.2 | ఉత్పత్తి ప్రక్రియల నుంచి వెలువడే కలుషితాలు | | |
| 5.3 | నిల్వ, రవాణాతో సహా మెటీరియల్ హ్యాండ్లింగ్‌ను వెలువడే కలుషితాలు | | |
| 5.4<br>5.5 | ప్లాంట్, పరికరాలతో సహా నిర్మాణ కార్యక్రమాలతో వెలువడే కలుషితాలు<br>నిర్మాణ సామగ్రి, మురికి నీరు, వ్యర్థాల నుంచి వచ్చే దుమ్ము వాసనలు | | |
| 5.6 | వ్యర్థాల ఇన్సినరేషన్ నుంచి వచ్చే కలుషితాలు | | |
| 5.7 | బహిరంగంగా వ్యర్థాలను కాల్చటం వలన వెలువడే కలుషితాలు (ఉదా: స్లాష్ మెటీరియల్, నిర్మాణ మిగులు) | | |
| 5.8 | ఇతర మూలాల నుంచి వచ్చే కలుషితాలు | | |

6. శబ్దాలు, ప్రకంపనలు, లేదా కాంతి, వేడి విడుదల

| క్రమ సంఖ్య | సమాచారం / చెక్ లిస్ట్ ఖరారు | అవును / కాదు | వివరాలు (పరిమాణం / రేట్లు వంటివి సుమారుగా, సమాచార మూలాలతో |
|---|---|---|---|
| 6.1 | పరికరాల ఆపరేషన్ వలన. ఉదా: ఇంజిన్లు, వెంటిలేషన్ ప్లాంట్, క్రషర్లు | | |
| 6.2 | పారిశ్రామిక లేదా ఇతర ప్రక్రియలు | | |
| 6.3 | నిర్మాణం లేదా కూల్చివేత నుంచి | | |
| 6.4 | బ్లాస్టింగ్ లేదా పైలింగ్ నుంచి | | |
| 6.5 | నిర్మాణ లేదా ఆపరేషనల్ ట్రాఫిక్ నుంచి | | |
| 6.6 | లైటింగ్ లేదా కూలింగ్ వ్యవస్థల నుంచి | | |
| 6.7 | ఇతర మూలాల నుంచి | | |

7. భూగర్భం లోనికి లేదా సీవర్స్, ఉపరితల జలాలు, భూగర్భ జలం, తీర ప్రాంత జలాలు, లేదా సముద్రం లోకి కలుషితాలు కలవటం వలన భూమి లేదా నీరు కలుషితమయ్యే ప్రమాదం

| క్రమ సంఖ్య | సమాచారం / చెక్ లిస్ట్ ఖరారు | అవును / కాదు | వివరాలు (పరిమాణం / రేట్లు వంటివి సుమారుగా, సమాచార మూలాలతో |
|---|---|---|---|
| 7.1 | హానికర పదార్థాల హాండ్లింగ్, నిల్వ, వినియోగం, లేదా చిందటం ద్వారా | | |
| 7.2 | నీరు లేదా నేల లోకి మురికి నీరు విడుదల కావటం (కలిసే విధానం, విడుదల అయ్యే ప్రదేశం) | | |
| 7.3 | గాలి లోకి విడుదల అయిన కలుషితాలు భూమిపై లేదా నీటిలో పేరుకోవటం | | |
| 7.4 | ఇతర మూలాల నుంచి | | |
| 7.5 | ఈ మూలాల నుంచి దీర్ఘకాలంలో పర్యావరణంలో కాలుష్యాలు ఏర్పడే ప్రమాదం ఉందా? | | |

8. ప్రాజెక్టు నిర్మాణం లేదా నిర్వహణ సమయంలో మానవారోగ్యాన్ని లేదా పర్యావరణాన్ని ప్రభావితం చేసే ప్రమాదాలు

| క్రమ సంఖ్య | సమాచారం / చెక్ లిస్ట్ ఖరారు | అవును / కాదు | వివరాలు (పరిమాణం / రేట్లు వంటివి సుమారుగా, సమాచార మూలాలతో |
|---|---|---|---|
| 8.1 | నిల్వ, నిర్వహణ, వినియోగం లేదా హానికర పదార్థాల ఉత్పత్తి సందర్భంగా పేలుళ్ల, చిందటం, అగ్ని ప్రమాదాలు | | |
| 8.2 | ఇతర మూలాల నుంచి | | |
| 8.3 | సహజ ప్రకృతి విపత్తుల వలన ప్రాజెక్టు ప్రభావితమై పర్యావరణానికి నష్టం కలిగిస్తుందా? (ఉదా: వరదలు, భూకంపాలు, లాండ్ స్లయిడ్‌లు, క్లౌడ్‌బరస్ట్ వంటివి) | | |

9. అదే ప్రాంతంలో ప్రతిపాదిత లేదా కొనసాగుతున్న కార్యక్రమాలతో కలిసి లేదా పర్యావరణంపై ప్రభావం చూపే, పరిశీలించదగిన అంశాలు (తదనంతర అభివృద్ధి వంటివి)

| క్రమ సంఖ్య | సమాచారం / చెక్ లిస్ట్ ఖరారు | అవును / కాదు | వివరాలు (పరిమాణం / రేట్లు వంటివి సుమారుగా, సమాచార మూలాలతో |
|---|---|---|---|
| 9.1 | లైటీస్, అనుబంధ అభివృద్ధి లేదా ప్రాజెక్టు కారణంగా ప్రేరేపితమైన అభివృద్ధి పర్యావరణంపై చూపే ప్రభావం. ఉదా:<br>మద్దతునిచ్చే మౌలిక వసతులు (రహదారులు, విద్యుత్తు సరఫరా, వ్యర్థాలు లేదా వ్యర్థ జల శుద్ధి వంటివి)<br>ఇళ్ల అభివృద్ధి<br>వెలికితీసే పరిశ్రమలు<br>సరఫరా పరిశ్రమలు<br>ఇతరాలు | | |
| 9.2 | ప్రాంతాన్ని తర్వాత వినియోగించటం వలన పర్యావరణంపై ప్రభావం పడటం | | |
| 9.3 | తర్వాత అభివృద్ధికి అవకాశం కల్పించటం | | |
| 9.4 | అప్పటికే అమలులో ఉన్న లేదా ప్రతిపాదిత ప్రాజెక్టులతో కలిసి పర్యావరణంపై సంఘటిత ప్రభావాన్ని చూపటం | | |

III. పర్యావరణ సున్నితత్వం

| క్రమ సంఖ్య | ప్రాంతం | పేరు / ఐడెంటిటీ | ఏరియల్ దూరం (15 కి.మీ లోపు) ప్రతిపాదిత ప్రాజెక్టు ప్రాంత సరిహద్దు |
|---|---|---|---|
| 1 | జీవవరణ పరంగా, లాండ్‌స్కేప్ పరంగా, సాంస్కృతిక విలువల పరంగా అంతర్జాతీయ ఒడంబడికలు, జాతీయ లేదా స్థానిక చట్టాల ద్వారా సంరక్షింప బడుతున్న ప్రాంతాలు | | |
| 2 | పర్యావరణ పరంగా ప్రాధాన్యత ఉన్న ప్రాంతాలు (తడి నేలలు, జల ప్రవాహాలు, లేదా ఇతర జలాశయాలు, కోస్టల్ జోన్, బయోస్ఫియర్‌లు, కొండలు, అడవులు) | | |
| 3 | రక్షిత, ప్రాధాన్యత కలిగిన, సున్నితమైన వృక్ష జంతు జాల సంతానాభివృద్ధి, గూళ్లు, ఆహారం, విరామం, వలసల వంటి వాటికి ఉపయోగపడే ప్రాంతాలు | | |
| 4 | ఇన్‌లాండ్, తీర, సముద్ర, భూగర్భ జలాలు | | |
| 5 | రాష్ట్ర, జాతీయ సరిహద్దులు | | |
| 6 | వినోదం, యాత్రా స్థలాల కోసం ప్రజలు ఉపయోగించే మార్గాలు లేదా సదుపాయాలు | | |
| 7 | డిఫెన్స్ ఏర్పాట్లు | | |
| 8 | జన సాంద్రత ఎక్కువగా ఉన్న లేదా నిర్మాణ ప్రాంతాలు | | |
| 9 | మానవ నిర్మిత భూ వినియోగ ప్రదేశాలు (ఆసుపత్రులు, పాఠశాలలు, ప్రార్థనాలయాలు, కమ్యూనిటీ సదుపాయాలు) | | |
| 10 | ప్రముఖమైన, అత్యంత నాణ్యమైన, అరుదైన వనరులున్న ప్రాంతాలు (భూగర్భ జల వనరుల ప్రాంతాలు, ఉపరితల జల వనరుల ప్రాంతాలు, అటవీకరణ, వ్యవసాయం, ఫిషరీలు, టూరిజం, ఖనిజాలు) | | |
| 11 | అప్పటికే కలుషితమైన లేదా పర్యావరణపరంగా నష్టపోయిన ప్రాంతాలు (చట్టపరంగా ఏర్పాటయిన పర్యావరణ ప్రమాణాలను అధిగమించటం) | | |
| 12 | సహజ విపత్తులకు గురయ్యే ప్రాంతాలు, తద్వారా ప్రాజెక్టు పర్యావరణంపై ప్రభావం చూపటం (భూకంపాలు, ముంపుకు గురయ్యే ప్రాంతాలు, లాండ్‌స్లయిడ్, క్షయం, వరదలు, లేదా తీవ్రమైన వాతావరణ పరిస్థితులు) | | |